01ATP02FF_01ATP02FF.qxd 02-04-2023 PM 11:23 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
సోమవారం 03 ఏప్రిల్ 2023 పేజీలు : 04

వచ్చే ఎన్నికల్లో టిడిపి అభ్యర్థులు వీరేనా ?

బత్తలపల్లి సభలో పరిటాల శ్రీరామ్‌తో నారా లోకేష్, ఓడిసి సభలో పల్లె రఘునాథరెడ్డితో నారా లోకేష్, జోగన్నపేట సభలో కందికుంటతో నారా లోకేష్

- అభ్యర్థుల చేతులెత్తి లైన్ క్లియర్ చేస్తున్న లోకేష్
- ధర్మవరం నుండి పరిటాల శ్రీరామ్ పేరు ఓకే చేసినట్లేనా
- కదిరిలో కందికుంట, పుట్టపర్తిలో పల్లెకు లైన్‌క్లియర్

అనంతపురం, ఏప్రిల్ 2 ప్రభాతవార్త బ్యూరో

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, యువనేత నారా లోకేష్ యువగళం పేరుతో నిర్వహిస్తున్న పాదయాత్రలో రాబోయే ఎన్నికల్లో అభ్యర్థులుగా లైన్ క్లియర్ చేసే దిశలో ముందుకు అడుగులు వేస్తున న్నట్లు తెలుస్తోంది. పాదయాత్రలోనే బాగా పనిచేయడంతో పాటు సర్వేనివేదికల ద్వారా అభ్యర్థులను ఎంపిక చేసే దిశలో నారా లోకేష్ అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. ఆయా నియోజకవర్గాల్లో పర్యటించినప్పుడు ఒక నాయకుని చేతులెత్తడం ద్వారా పరోక్షంగా ఇతనికే టికెట్ అన్న దిశలో నారా లోకేష్ అభ్యర్థులను ప్రకటిస్తున్నట్లు తెలియవచ్చింది. పాదయాత్ర సందర భంగా నారా లోకేష్ ఎవరి చేతులెత్తుతాడోనని టిడిపి నాయకులు, కార్యకర్తలు ఆశగా ఎదురుచూస్తున్నారు. ఆదివారం ధర్మవరం నియోజకవర్గం బత్తలపల్లిలో జరిగిన సభలో నారా లోకేష్ ప్రకటన చర్చనీయాంశమైంది. సభలో నారా లోకేష్ ధర్మవరం టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్‌ను ప్రజలకు చూపిస్తూ ఒక యువకుడు వున్నాడు ఇక్కడ, ఉత్సాహవంతుడు, కష్టపడే మనస్తత్వం వుంది నా పాదయాత్ర తరువాత మీ వద్దకు వస్తాడు మీరు ఆశీర్వదించండి కలిసి కట్టుగా ఈ ప్రభుత్వాన్ని కూలగొడదామంటూ నారా లోకేష్ ప్రకటించారు. ఈ ప్రకటనతో ధర్మవరం టిడిపి టికెట్ ఆశిస్తున్న పరిటాల శ్రీరామ్‌కు లైన్ క్లియర్ అయినట్లేనని టిడిపిలో చర్చ జరుగుతోంది. అదేవిధంగా కదిరి నియోజకవర్గం నల్లచెరువు మండలం జోగన్నపేటలో జరిగిన బహిరంగసభలో కదిరి టిడిపి ఇన్‌చార్జ్ కందికుంట వెంకటప్రసాద్‌కు టికెట్ లైన్ క్లియర్ అయ్యే రీతిలో కందికుంట చేతిని నారా లోకేష్ పైకెత్తించి టిడిపిని గెలిపించండి వైసిపిని ఓడించండి అంటూ పిలుపునిచ్చారు. నారా లోకేష్ ఈ ప్రకటన ద్వారా కందికుంట అభిమానుల్లో హర్షం వ్యక్తమవుతోంది. అదేసభలో కదిరి మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాష వున్నప్పటికి ఆయనకు తగిన ప్రాధాన్యత నారా లోకేష్ ఇవ్వకపోవడాన్ని బట్టి రాబోవు ఎన్నికల్లో కందికుంటకే టిడిపి టికెట్ దక్కే అవకాశం వుందని టిడిపి వర్గాలు చెబుతున్నాయి. అలాగే పుట్టపర్తి శాసనసభ నియోజకవర్గం ఓడిసి మండల కేంద్రంలో నారా లోకేష్ పాదయాత్ర సందర్భంగా జరిగిన బహిరంగసభలో నారా లోకేష్ వ్యాఖ్యలు చర్చకు దారి తీస్తున్నాయి. నారా లోకేష్ తన ప్రసంగంలో రోజు మీకు అందుబాటులో వుండే పల్లె రఘునాథరెడ్డి కావాలా వారానికి ఒకసారి కనబడే వైసిపి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి కావాలా తేల్చుకోండని నారా లోకేష్ చెబుతూ మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి చేయి పైకెత్తి టిడిపిని గెలిపించండని ప్రజలను కోరడం చర్చనీయాంశంగా మారింది. పుట్టపర్తిలో కూడా పల్లె రఘునాథరెడ్డికి టిడిపి టికెట్ ఖరారైనట్లేనని ఇందుకు నారా లోకేష్ మాటలే ఉదాహరణ అని టిడిపి వర్గాలు చెబుతున్నాయి. ఇదే సమయంలో ఉమ్మడి చిత్తూరు జిల్లాలో నారా లోకేష్ పాదయాత్ర చేసినప్పుడు అక్కడ కూడా అభ్యర్థులను దాదాపు ఖరారు చేసే రీతిలో నారా లోకేష్ వ్యవహరించినట్లు సమాచారం. పలమనేరులో మాజీ మంత్రి అమర్‌నాథ్‌రెడ్డి, శ్రీకాళహస్తిలో బొజ్జల సుధీర్, సత్యవేడులో హెలెన్, నగరిలో భానుప్రకాష్, చంద్రగిరిలో పులిపర్తి నాని, పీలేరులో నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డిలను వచ్చే ఎన్నికల్లో గెలిపించాలని యువనేత నారా లోకేష్ పాదయాత్రలో భాగంగా పరోక్షంగా క్యాడర్‌కు తెలియచేసినట్లు సమాచారం. ఈ విధంగా వచ్చే ఎన్నికల్లో వైసిపి ఓటమే లక్ష్యంగా తెలుగుదేశంపార్టీ అడుగులు వేస్తోందని పాదయాత్రలోనే ముందస్తుగా అభ్యర్థులకు గ్రీన్ సిగ్నల్ ఇస్తున్నారని టిడిపి వర్గాలు చెబుతున్నాయి. ఏది ఏమైనా యువగళం పేరుతో నిర్వహించే పాదయాత్రలో నారా లోకేష్ ప్రత్యేకంగా మొగ్గు చూపే నాయకుని చేయి పట్టుకుని ప్రజలకు తెలియచేయడం చర్చనీయాంశంగా మారింది. నారా లోకేష్ పాదయాత్ర సందర్భంగా అభ్యర్థులను ప్రకటించే దిశలో ముందుకెళుతుంటే కొందరిలో సంతోషం మరికొందరిలో నిరాశ ఎదురవుతోంది.

ధర్మం కలిగిన నేలలో అధర్మం రాజ్యమేలుతోంది

- నేను టెర్రరిస్టును కాదు వారియర్‌ను - రాష్ట్రానికి సంక్షేమం పరిచయం చేసిందే చంద్రాబు - యువగళం పాదయాత్రలో నారాలోకేష్

సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్

సమావేశంలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, ధర్మవరం ఇంచార్జ్ పరిటాల శ్రీరాంలు

సమావేశంలో మాట్లాడుతున్న పరిటాల శ్రీరాం

బత్తలపల్లి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త

చేనేతకు పుట్టినిల్లు ధర్మవరం, పేరులోనే కాదు ఈ నేలలోనే ధర్మం వుంది. అయితే ఇక్కడి వైకాపా నాయకుల చేతిలో అధర్మం రాజ్యమేలుతోందని, నేను టెర్రిస్టును కాదు వారియర్‌ను జగన్‌రెడ్డి, రాష్ట్రంలో సంక్షేమం పరిచయం చేసిందే చంద్రబాబునాయుడని. అదేదే నీగొప్పతనమని చాటింపు వేసుకోవడం మానుకోవాలని టిడిపి యువగళం పాదయాత్రలో ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ ప్రభుత్వ పెద్దలను విమర్శించారు. ఆదివారం టిడిపి జాతీయ కార్యదర్శి నారాలోకేష్ పాదయాత్ర 58వ రోజు బత్తలపల్లి మండలంలో కొనసాగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ప్రభుత్వంపై విమర్శలు చేస్తూనే, టిడిపి అధికారంలోకి వస్తే చేపట్టే పాలనను వివరించారు. చేనేతకు పుట్టినిల్లు ధర్మవరం అని, పేరులోనే కాదు నేలలోనే ధర్మం వుందన్నారు. ఈ నేలలోనే చిత్రావతి నదికి అడ్డుకట్ట వేసి నీరు నిలిపి, సస్యశ్యామలం చేసిన ప్రాంతమన్నారు. ఇది లక్ష్మీచెన్నకేశవస్వామి, కాటకోటేశ్వరస్వామి కొలువైన నేలని, ఈ నేలపై పాదయాత్ర చేయడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. పాదయాత్ర మొదలై 58రోజులు గడవక ముందే వైకాపా నేతల గుండెల్లో గుబులు మొదలైందన్నారు. దీంతో నలుగురు మంత్రులకు ఉద్వాసన పలికేందుకు సిద్ధమైయ్యాన్నారు. నేను ముందే చెప్పినట్లు టెర్రిస్టును కాదు ప్రజా రక్షణకు నిలబడే వారియర్‌ను జగన్‌రెడ్డి అని గుర్తుచేశారు. జగన్‌రెడ్డి చేసేవి అన్ని దొంగపనులే అని అందేకే చోర్‌మోహన్ అని పేరుపెట్టానన్నారు. కోడికత్తి, బాబాయ్ హత్య అని దొంగనాటకాలు ఆడడం జగన్‌రెడ్డికే చెల్లిందన్నారు. శ్రీకాళహస్తిలో మరో బడా చోర్ వున్నాడని, నోటికి ఏదివస్తే అది మాట్లాడే ఆయన జగన్‌ను ముఖ్యమంత్రిని కాకుండా చంద్రబాబు నరబలులు ఇచ్చారని వాగుతున్నాడన్నారు. అసలు నరబలి ఇచ్చింది ఎవరో రాష్ట్ర ప్రజలకు తెలుసున్నారు. టిడిపి అధికారంలోకి వస్తే సంక్షేమ పథకాలు రద్దుచేస్తారంటూ జగన్‌రెడ్డి వాలంటీర్లతో ప్రచారం చేయిస్తున్నారని, రాష్ట్రానికి సంక్షేమ పాలన పరిచయం చేసిందే చంద్రబాబునాయుడన్నారు. జగన్‌రెడ్డి దగ్గర రెండు బటన్‌లు వంటాయని ఒక బటన్ నొక్కితే మీ అకౌంట్‌కు రూ. 10లు పడుతుందని, అదే ఇంకో బటన్ నొక్కితే రూ 100లు మీ అకౌంటు నుండి మాయవుతాయన్నారు. రాష్ట్రంలో అన్ని పన్నులు పెంచి ప్రజల నడ్డి విరుస్తున్నాడని, టిడిపి అధికారంలోకి వస్తే వాటన్నింటని తగ్గించి పేదవారికి అండగా నిలుస్తామన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలను మోసం చేసి పబ్బం గడుపుతున్నారన్నారు. నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ లేకుండా చేశాడన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేయడంతో పాటు అనంతపురం విశాఖ, గుంటూరులో మూసివేసిన స్టడీ సర్కిల్లను తెరిపిస్తామన్నారు. మధ్యం, అమ్మఒడి, ఇలా చెప్పుకుంటూ పోతే మోసాలు ఎన్నోవున్నాయన్నారు. రైతులను నట్టేట ముంచేందుకు మీటర్లు పెడుతున్నారన్నారు. నకిలీ మందులతో రైతులను ముంచుతున్నారన్నారు. మీటర్లు రాయలసీమ రైతులకు ఉరితాళ్లు అవుతాయన్నారు. పోలీసులకు టిఏ, డిఏలు ఎగొట్టడంతో పాటు జిపిఎఫ్ డబ్బులు లేపేశాడన్నారు. బిసిలు వెన్నుపోటు పొడిచి, పేరుకే బిసి కార్పొరేషన్లు ఏర్పాటు చేశాడన్నారు. బిసిలపై 26వేల అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నాడన్నారు. ముస్లింలను మోసం చేశాడన్నారు. ముస్లింలను వేదింపులకు గురిచేసి వారిపై అక్రమ కేసులు బనాయించి ఆత్మహత్యలు చేసుకునేలా వైకాపా ప్రభుత్వం ప్రోత్సహిస్తోందన్నారు. తాము బిజేపితో పొత్తులో వున్నా ముస్లింలకు ఎటువంటి నష్టం చేకూర్చలేదన్నారు. అప్పర్‌భద్ర కోసం కేంద్రం రూ. 5300కోట్లు కేటాయించిందని, ఆ ప్రాజెక్టు పూర్తయితే రాయలసీమ ఎడారికాతప్పదన్నారు. డ్రిప్ పరికరాలు రైతులకు అందించలేక పోయాడన్నారు. అన్నమయ్య ప్రాజెక్టు గేట్లు మరమ్మతులు మర్చిపోయాడని, తద్వారా ప్రాజెక్టు మొత్తం కొట్టుకుపోయి 81మంది చనిపోయారన్నారు. రాయలసీమలో ప్రాజెక్టులు రాకుండా చేసి నిరుద్యోగుల కడుపు కొట్టాడన్నారు. ధర్మవరం ఎంఎల్‌ఏ కేతిరెడ్డి కాడు నెంబరు టు కేడి అన్నారు. గుడ్‌మార్నింగ్ పేరుతో కలెక్షన్‌లు రాబడుతున్నాడన్నారు. నియోజకవర్గంలో ఎంఎల్‌కు కప్పం కట్టాల్సిందేనన్నారు. భూములుస్వామా, గుర్రపు కోట, ఇలా చెపుకుంటూ పోతే ఎంఎల్‌ఏవి ఎన్నో అరాచకాలు వున్నాయన్నారు. ధర్మవరం మండలం గరుడంపల్లి వద్ద టిడిపి హయాంలో సోలార్ ప్రాజెక్టు కోసం 106 ఎకరాలు కేటాయిస్తే ఆ భూమిని తమ్ముడి పేరుమీద రాయించుకున్నాడన్నారు. పట్టణంలోని మున్సిపల్ రిజర్వుడు స్థలాలను అక్రమించుకున్నారన్నారు. ఇసుక దందాతో కోట్లు వెనకేసుకుంటున్నాడన్నారు. తాము అధికారంలోకి వస్తే చిత్రావతి మంపు ప్రాంత రైతులకు అధిక మొత్తంలో పరిహం అందిస్తామన్నారు. వైసిపి నాయకుల భూకబ్జాలు, అక్రమాలపై విచారణ చేయిస్తామన్నారు. పేదలకు టిడ్కో ఇల్లు పూర్తా చేసి ఇస్తామన్నారు. చేనేతలకు సంవత్సరానికి రూ. 24వేలు ఇస్తానని పాదయాత్రలో హామీ ఇచ్చిన జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన సంవత్సరం తర్వాత చేనేత నేస్తం అని పథకం ప్రారంభించాడన్నారు. టిడిపి అధికారంలోకి వస్తే చేనేత వస్త్రాలకు జిఎస్టీ నుండి మిహాయింపు ఇస్తామన్నారు. ధర్మవరం తిరిగి అభివృద్ధి చెందాలన్నా పరిశ్రమలు వచ్చి మీ పిల్లలకు ఉద్యోగాలు రావాలి అన్నా టిడిపిని బారీ మెజారిటీతో గెలిపించి చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. లోకేష్ పాదయాత్రకు బత్తలపల్లి, తాడిమర్రి, ముదిగుబ్బ, ధర్మవరం మండలాలతో పాటు చుట్టుపక్కల మండలాల నుంచి భారీగా జనం తరలివచ్చారు. పాదయాత్ర పొడవునా బాణాసంచా కాల్చుతూ టిడిపి శ్రేణులు ఉత్సాహంగా కొనసాగించారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం టిడిపి ఇంచార్జ్ పరిటాల శ్రీరాం, మాజీమంత్రి పరిటాల సునీత, టిడిపి నాయకులు కందికుంట వెంకటప్రసాదు, బండారు శ్రావణి తదితులు పాల్గొన్నారు.

మహిళలకు అండగా నిలుస్తున్న ఘనత జగన్‌ది.. !

- డ్వాక్రా సంఘాలను నిర్వీర్యం చేసిన ఘనత చంద్రబాబుది
- సీఎం జగన్‌కు మహిళలు అండగా నిలవాలి - అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి



వైఎస్ఆర్ చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం సిటీ, ఏప్రిల్ 2 ప్రభాతవార్త

మహిళలకు ఆర్థికంగా సామాజికంగా, రాజకీయంగా గుర్తింపునిస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి మాత్రమే దక్కుతోందని అనంతపురం అర్బన్ ఎ మ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి సూచిచారు. అర్బన్ నియోజకవర్గ పరిధిలోని తపోవనం సర్కిల్‌లోని వివిఆర్ ఫంక్షన్ హాల్‌లో వైఎస్ఆర్ ఆసరా వారోత్సవాలను నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో చంద్రబాబునాయుడు తాను అధికారంలోకి వచ్చేం దుకు డ్వాక్రా మహిళలకు రుణాలు చెల్లించ వద్దండి నేను అధికారంలోకి వస్తేనే రుణాలు మాఫీ చేస్తానని హామీ ఇచ్చి అధికారంలోకి రాగానే వారిని పట్టించు కోక పోవడం వల్లే డ్వాక్రా వ్యవస్థనిర్వీర్యం అయ్యే పరిస్థితికి కారకుడయ్యారన్నారు. నేడు అందుకు భిన్నంగా ముఖ్యమంత్రి అధికారంలోకి రాగానే నాలుగు విడతల్లో మహిళా సంఘాల రుణాలు చెల్లిస్తా నని ఇచ్చిన హామీల్లో భాగంగా నేడు మూడో విడత వైఎస్ఆర్ ఆసరా డ్వాక్రా మహిళల సంఘాల్లో జమ చేస్తూ ఇచ్చిన మాటను నిలుపుకుంటున్నారన్నారు. చంద్రబాబు చరిత్ర అంతా మోసాలు, వెన్నుపోట్లే అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళా సంక్షేమానికి కృషిచేస్తుంటే ఓర్వలేని ప్రతి పక్షాలు కుట్రలు చేస్తున్నాయన్నారు. మహిళ్ళా సంఘాల సభ్యులు ముఖ్య మంత్రికి అండగా నిలిచి ఆదరించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో నగర మేయర్ వసీం, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కొగటం విజయభాస్కర్‌రెడ్డి, మెప్మా పీడి విజయలక్ష్మి, జెసి ఎస్ కన్వీనర్ కొండ్రెడ్డి ప్రకాష్‌రెడ్డితోపాటు పలువురు నేతలు, అధికారులు పాల్గొన్నా రు

మహిళలను లక్షాధికారులను చేయడమే జగన్ ప్రభుత్వ లక్ష్యం..!

-వజ్రకరూరు వైఎస్సార్ ఆసరా కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి
-724 సంఘాల్లోని 7,355 మంది మహిళలకు రూ.4.58 కోట్ల మెగా చెక్కు పంపిణీ

వజ్రకరూరులో జరిగిన వైఎస్సార్ భరోసా కార్యక్రమంలో మహిళా సంఘాల్లోని సభ్యులకు మెగా చెక్కును అందిస్తున్న వై.విశ్వేశ్వరరెడ్డి. వై.ప్రణయ్‌రెడ్డి తదితరులు

ఉరవకొండ, ఏప్రిల్ 2 ప్రభాతవార్త

మహిళలను లక్షాధికారులను చేసి వారు ఆర్థిక స్వావలంభన సాధించేలా చేయడమే జగన్ ప్రభుత్వ లక్ష్యమని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. ఆదివారం నియోజకవర్గంలోని వజ్రకరూరు మండల కేంద్రంలో వైఎస్సార్ ఆసరా 3వ విడత మెగా చెక్కు పంపిణీ కార్యక్రమం అట్టహాసంగా జరుగగా కార్యక్రమానికి మాజీ ఎమ్మెలతోపాటు అగ్రి అడ్వైజరీ బోర్డు ఛైర్మెన్ కె.రాజశేఖర్‌రెడ్డి, పార్టీ యువజన విభాగం జోనల్ అధ్యక్షులు వై.ప్రణయ్‌రెడ్డి, సర్పంచ్ మోనాలీసా, ఎంపీపీ దేవీబాయి, వైస్ ఎంపీపీలు సుశీలరాణి, సుంకమ్మ, మార్కెట్ యార్డు మాజీ ఛైర్మెన్ బోయ సుశీలమ్మ, సీనియర్ నాయకులు ప్రసాద్‌రెడ్డి, వెంకటరెడ్డి, పార్టీ బీసీ విభాగం జిల్లా అధ్యక్షులు సి.పి.వీరన్న, ఎంపీడీఓ శ్రీనివాసులు, వైకేపీ ఏపీఎం గుణశ్యామ్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి మహిళలతో కలిసి వారు క్షీరాభిషేకం నిర్వహించి మండలంలోని 724 సంఘాల్లోని 7,355 మంది మహిళలకు 4,89,53,536 రూపాయల మోగా చెక్కును అందజేశారు. అంతకుముందు మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు మహిళా సంఘాలను రుణమాఫీ పేరుతో మోసం చేస్తే సీయం జగన్ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 4 విడతల్లో వైఎస్సార్ ఆసరా కింద ఆర్థిక

మిగతా 4లో...

కార్యక్రమంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

నా ప్రాణం ఉన్నంత వరకు

రాప్తాడు నియోజకవర్గ ప్రజల కోసం పని చేస్తా..!

- మంచి పని చేసే వారికి ఓట్లు వేస్తే పరిపాలన ఎలా ఉంటుందో చేసి చూపించాం..
- రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి
- డెయిరీ సభ్యుల డబ్బులు తిన్నానంటున్న పరిటాల సునీతమ్మ.. నీ మొగుడి మీద ఒట్టేసి చెప్పు.. కాణిపాకం వినాయకుడి మీద ఒట్టేసి చెప్పు..!
- సవాల్ విసిరిన ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి
- నిజాయితీ ఉన్నవాడి జోలికి దయచేసి రావద్దు.. - రేయ్ పప్పు.. ఇదే నీకు వార్నింగ్..
- వైఎస్ఆర్ ఆసరా పథకం చెక్కును అందజేసిన.. ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

చెన్నేకొత్తపల్లి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త

నా ప్రాణం ఉన్నంత వరకు రాప్తాడు నియోజకవర్గం ప్రజలకు సేవ చేస్తానని, మంచి పని చేసే వారికి ఓట్లు వేస్తే పరిపాలన ఎలా ఉంటుందో చేసి చూపించామని, రేయ్ పప్పు.. నీకిదే వార్నింగ్. నిజాయితీగా ఉన్న వాడి జోలికి దయచేసి రావొద్దండి, నిజాయితీగా ఉండే వాడికి పొగరెక్కువ, ధైర్యమెక్కువ, ఆత్మ విశ్వాసం ఎక్కువ, నేను తప్పు చేసే వాడినైతే ఎవరికైనా లాంగాలి, నా జన్మలో ఈ కట్టె కాలేదాకా నేను తప్పు చేయనంటే చేయను అని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి స్పష్టం చేశ్గారు. ఆదివారం చెన్నేకొత్తపల్లిలో వైఎస్ఆర్ ఆసరా పథకాన్ని ఎమ్మెల్సీ మంగమ్మతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను గజమాలతో సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నా జీవిత కాలంలో నా సొంత డబ్బులతో పేద రైతులకు ఉచితంగా బోర్లు వేయించానన్నారు. దాదాపు 15 వేల మంది మహిళలకు గ్యాస్ కనెక్షన్లు ఇప్పించామని, 2వేల మందికి గొర్లు పంపిణీ చేశానన్నారు. రాప్తాడు నియోజకవర్గంలో పరిటాల కుటుంబం 25 ఏళ్లలో చేయలేని పనులను నేను నాలుగేళ్లలో చేశానని గర్వంగా మీ ఎమ్మెల్యేగా, మీ అన్నగా, తమ్ముడిగా చెబుతున్నా.. చేసింది చెప్పుకునే అలవాటు లేదు, వారు సొంతంగా ఏమి చేయలేదు. ఒకవేళ ప్రభుత్వం ఏదైనా అంతో ఇంతో చేసిన పరిటాల కుటుంబం చేసిందని గొప్పలు చెపుప్పకుంటారు. డబ్బాలు కొట్టుకోవడం వారికి అలవాటు అని ఎద్దేవా చేశారు. 15 కోట్ల రూపాయలు మా సొంత డబ్బు ఖర్చు చేసి మీ అందరి కోసూం డెయిరీ నిర్మాణం చేసినా కూడా ఇంటింటికీ వచ్చి డబ్బా కొట్టుకోలేదన్నారు. మీ అందరి జీవితాల్లో వెలుగులు నింపాలనే ఉద్దేశ్యంతో రోజుకు లక్ష లీటర్లపాలను సేకరించి విక్రయించేలా డెయిరీని నిర్మించాననన్నారు. ఈ డెయిరీని ముఖ్యమంత్రితో ప్రారంభించాలని అడిగాం. అందులో భాగస్వామ్యం క ఆవాలని 3700 మంది మహిళా పాడి రైతులు సంఘాలుగా ఏర్పాటు చేసుకుని వారి ఖాతాల్లోనే డబ్బులు పెట్టుకున్నారు. 3 కోట్ల 70 లక్షలతో డెయిరీ నిర్మాణం సాధ్యంకాదని భావించి ఆ డబ్బంతా సంఘాల ఖాతాల్లో నుంచి వెనక్కు తీసుకోవాలని ఏడాదిన్నర కిందటే చెప్పామన్నారు. దాదాపు అందరూ వెనక్కు తీసేసుకున్నారన్నారు. మా కుటుంబం దాతల సహకారంతో 15 కోట్లు ఖర్చు చేసి డెయిరీని నిర్మించామన్నారు. దీనిపై మాకు ఎలాంటి హక్కులు ఉండవన్నారు. ఎవరైతే సభ్యత్వం పొందిన పాడి మహిళ్ళా ర ఐతులందరికీ హక్కు ఉంటుంది. వారికే యాజమాన్యం వస్తుందన్నారు.

పాడి రైతుల డబ్బు రోజుకు రూ.2కోట్లు తిన్న చంద్రబాబు..

రాష్ట్రంలో 1995 వరకు ప్రభుత్వ సహకార డెయిరీ ఉండేది. ఇందులో పాడి రైతులే భాగస్వాములు, చంద్రబాబు ముఖ్యమంత్రి కాగానే 1995లో రాష్ట్రంలో ఉన్న సహకార డెయిరీలన్ని మూసేసి తాను ప్రైవేట్ హ్రీరిటేజ్ డెయిరీని తీసుకొచ్చారన్నారు. లీటరుకు 12 చొప్పున రోజుకు 2 కోట్ల రూపాయలు పాడి రైతుల డబ్బును తిన్నోడు చంద్రబాబు అన్నారు. పరిటాల సునీతమ్మ..

మిగతా 4లో...

బ్రాహ్మణ సేవా సంఘం సమైక్య జిల్లా అధ్యక్ష, కార్యదర్శుల ఎంపిక

హిందూపురం టౌన్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త

శ్రీసత్యసాయి జిల్లా బ్రాహ్మణసేవాసంఘం సమైక్య అధ్యక్ష, కార్యదర్శులను ఆ సంఘం రాష్ట్ర నాయకులు ఆదివారం నూతనంగా ఎంపికచేశారు. ఇందులో జిల్లా అధ్యక్షునిగా దేశాయ్ మురళి, ప్రధాన కార్యదర్శిగా ప్రవీణ్‌కుమార్‌లను స్థానిక టీచర్స్‌కాలనీలోని సంఘం కార్యాలయంలో ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు దేశాయ్ మురళి మాట్లాడుతూ బ్రాహ్మణ సంఘం అభివృద్ధి కొరకు కృషి చేస్తానన్నారు. తనను జిల్లా అధ్యక్షునిగా ఎంపిక చేసినందుకు రాష్ట్ర నాయకులు, సంఘం సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఎంపికైన అధ్యక్ష, కార్యదర్శులకు బ్రాహ్మణసంఘం సభ్యులు పలువురు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రసాద్‌రావు, రాష్ట్ర కార్యదర్శి లక్ష్మణ్‌రావు, కార్యవర్గసభ్యులు నాగేశ్వరరావు, సోమశేఖరశాస్త్రి, రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శి గాయత్రి, తదితరులు పాల్గొన్నారు.

3 నుంచి హలుకూరులో గ్రామ దేవతల జాత మహోత్సవం

అమరాపురం, ఏప్రిల్ 2, ప్రభాతవార్త :

మండల పరిధిలో హలుకూరు గ్రామంలో గ్రామ దేవతలు శ్రీ దొడగట్టమ్మ, కరియమ్మ దేవత జాతర ఉత్సవాలను ఈనెల 3వ తేదీ నుంచి 5 తేదీ వరకు వైభవంగా జాతర ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటి అధ్యక్షులు పూజారి గురుదేవప్ప, ఉపాధ్యక్షులు హలుకూరు కాంతరాజ్, కార్యదర్శి పేలు బండ రామన్నలు తెలిపారు. 3వ తేదీ జలధి ఉత్సవాలు, గంగాపూజా, దేవి మహాత్య నాటక ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అరతి ఉత్సవాలు, 5 బూతప్ప సేవాతోపాటు సామాజిక నాటక ప్రదర్శ నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఆంధ్రులతోపాటు కర్నాటక ప్రాంతాలతోపాటు భక్తులు, దేవాలయానికి చెందిన భక్తులు, మండల వ్యాప్తంగా ఉన్న గ్రామాల ప్రజలు, హలుకూరు గ్రామ ప్రజలు విజయవంతం చేయాలని వారు కోరారు.

ప్రమాదంలో జూనియర్ అసిస్టెంట్‌కు తీవ్ర గాయాలు

బొమ్మనహాళ్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త

చికిత్స పొందుతున్న దృశ్యం

మండల పరిధిలోని శ్రీధరగట్ట గ్రామంలోగల పిహెచ్‌సిలో విధులు నిర్వహిస్తున్న జూనియర్ అసిస్టెట్ చిరంజీవి ద్విచక్ర వాహనం ప్రమాదంలో తీవ్ర గాయాలపాలైనట్లు భార్య గౌరి తెలిపారు. వారు ఇచ్చిన సమాచారం మేరకు ఉరవకొండ నుంచి అనంతపురంకు వెళ్లి ఉరవకొండ నుంచి బొమ్మనహాల్‌కి తిరుగు ప్రయాణంలో ఈ ప్రమాదం జరిగిందని ఆమె తెలిపారు. 108 సహాయంతో ప్రమాద స్థలం నుంచి ఉరవకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారని, అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం బెంగుళూరులోని జోసెఫ్ క్రిస్టియన్ ఆసుపత్రిలో చేర్పించామని ప్రస్తుతం, ఐసియులో చికిత్స పొందుతున్నట్లు ఆమె తెలిపారు.

నేడే పదో తరగతి పరీక్షలు ప్రారంభం

- 1024 మంది హాజరు కానున్న విద్యార్థులు

బొమ్మనహాళ్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త

మండల పరిధిలోని పలు గ్రామాల్లోని 10వ తరగతి విద్యార్థులు పరీక్షలు రాయడానికి బొమ్మనహాళ్ కేంద్రంలో నాలుగు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు మండల విద్యాధికారి తిమ్మప్ప తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండల కేంద్రంలోని జూనియర్ కళాశాల-1, జిల్లా పరిషత్ హైస్కూల్-2, ప్రతిభ ఇంగ్లీష్ మీడియం స్కూల్ 3, 4 కేంద్రాలు ఏర్పాటు చేశామని, 1024 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు అవుతున్నట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో మంచి నీరు, ప్రథమ చికిత్స కిట్లు ఏర్పాటు చేశామని, ప్రతి విద్యార్థి డెస్కులపై పరీక్షలు రాసేలా ప్రభుత్వ ఆదేశాలను అమలు చేశామని వారు తెలిపారు. ఈ నాలుగు పరీక్ష కేంద్రాలకు హీరేహాల్ మండలం నుంచి జిల్లా పరిషత్ హై స్కూల్ బొమ్మనహాళ్ మండలంలోని జిల్లా పరిషత్ హైస్కూల్, కెజిబివి, ప్రతిభ, మేధా, గుడ్‌షప్, మారుతి, వాటితోపాటు ప్రభుత్వ పాఠశాలలు నేమకల్లు, దర్గాహోన్నూరు, చంద్రగిరి, ఉద్దేహాళ్, లింగదహాల్, శ్రీధర్‌గట్ట, గోవిందవాడ, కల్లుహొళ్ల, దేవగిరి, పాఠశాలల విద్యార్థులు పరీక్షలకు హాజరు అవుతున్నట్లు వారు తెలిపారు.

సింహగిరి స్నేహితుల సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో చలివేంద్రం

చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న మున్సిపల్ సిబ్బంది

మడకశిర ఏప్రిల్ 02 ప్రభాతవార్త

పట్టణంలోని వాల్మీకి సర్కిల్ నందు ఆదివారం సింహగిరి స్నేహితుల సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటుచేశారు. ముఖ్యఅతిథులుగా హాజరైన మున్సిపల్ కమీషనర్, మున్సిపల్ చైర్‌పర్సన్, మున్సిపల్ ఏఈ లతో పాలు కౌన్సిలర్లు ఉదయం 11గంటలకు చలివేంద్రాన్ని ప్రారంభించారు. సింహగిరి స్నేహితుల సేవా ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ తాము 1989-1990 పదవ తరగతిలో కలసి చదువు కున్నామని అందరు కలసి ట్రస్ట్ సభ్యులుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. ఎందరో ప్రజలు ప్రయాణీకులు ఎండన పడి వస్తుంటారని వారి దాహార్తిని తీర్చేందుకు ఈ చలివేంద్రాన్ని ఏర్పాటుచేశామని వారు అన్నారు. గతంలో కూడా చలివేంద్రాన్ని ఏర్పాటుచేశామని, కరోనా సమయంలో మాస్కులను పంపిణీ చేశామని అన్నారు.

రామాలయ నిర్మాణానికి 50వేల విరాళం

విరాళం అందజేస్తున్న సీతమ్మ సుబ్రహ్మణ్య శాస్త్రి

అగళి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త

మండల కేంద్రమైన అగళిలో ఉన్న శ్రీరామ దేవాలయానికి 50వేల రూపాయలను విరాలంగా దివంగత రామశాస్త్రి భార్య సీతమ్మ కుమారుడు సుబ్రహ్మణ్య శాస్త్రి, వైభవ శాస్త్రిలు ఆలయ కమిటీ వారికి అందజేశారు. ఆలయ నిర్మాణానికి ఉదారంగా 50వేలు విరాలంగా అందజేయడంపై ఆలయ కమిటీ సభ్యులు సంతోషం వ్యక్తం చేశ్శారు. ఇలాంటి దాతలు ముందుకు వచ్చి మరిన్ని విరాళాలు అందజేస్తే సత్వరమే శ్రీ రామాలయ నిర్మాణం పూర్తి అవుతుందని వారు తెలిపారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

ఆర్థిక సాయం అందచేస్తున్న మండల కన్వీనర్ జయప్ప

లేపాక్షి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త

లేపాక్షి మండలంలోని కుర్లపల్లి గ్రామంలో అంజినప్ప కుమారుడు ప్రవీణ్‌కుమార్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ ఇటీవల మృతి చెందాడు. దీంతో ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సూచనల మేరకు మండల కన్వీనర్ జయప్ప ఆదివారం 10 వేల రూపాయల ఆర్థిక సాయాన్ని అతని కుటుంబసభ్యులకు అందచేసి తన మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార క్రమంలో మండల రైతు సంఘం అధ్యక్షులు గంగిరెడ్డి, బిసి సెల్ అధ్యక్షులు రవి, వార్డుమెంబర్ వెంకటేష్ పాల్గొన్నారు.

శిథిలావస్థలో రామాలయం

- కమిటీ వారు విరాళాల సేకరణ

అగళి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త

అగళి బ్రాహ్మణ వీధిలోగల రామాలయం దేవాలయం 200 ఏళ్ల నాటిది. అది ప్రస్తుతం శిథిలా వస్తకు చేరుకుంది. దానిని పున:నిర్మించడానికి రామాలయ కమిటీ వారు 20 లక్షల రూపాయలను ఎండోమెంట్ శాఖకు చెలిస్తే ప్రభుత్వం ఎండోమెంట్ శాఖ మరో 80 లక్షలను మ్యాచింగ్ గ్రాంట్‌గా విడుదల చేస్తుంది. అందుకుగాను శ్రీ రామాలయ ఆలయ కమిటీ వారు మండల కేంద్రంలోని వివిధ ఇళ్ల వద్ద, వ్యాపారుల వద్ద విరాళాలను సేకరించారు. 20 లక్షలను ఎండో మెంట్ శాఖకు చెల్లించిన నెల రోజుల్లో 80 లక్షలు విడుదల అవుతాయని ఆ డబ్బులతో గ్రామంలో శ్రీ రామాలయంను పూర్తి చేస్తామని తెలిపారు. పూజకు మండల కేంద్రంతోపాటు మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు రామాలయ పూజల్లో పాల్గొన వచ్చని ఆలయ కమిటీ వారు తెలిపారు. ఎలాంటి బేద భావాలు లేకుండా అన్ని వర్గాల ప్రజలు దేవాలయ పూజకు రావచ్చన్నారు.

శ్రీసత్యసాయి జిల్లా నూతన వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం ఎంపిక

నూతన కార్యవర్గాన్ని అభినందిస్తున్న ఆర్‌జెడి ప్రతాప్‌రెడ్డి

కొత్తచెరువు, ఏప్రిల్ 02, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని శ్రీ సత్యసాయి ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు శ్రీసత్యసాయి జిల్లా వ్యాయామ ఉపాధ్యాయులు సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాయామ ఉపాధ్యాయుల అధ్యక్షులు మురార్జియాదవ్ విచ్చేశారు. ఆయన అధ్యక్షతన జరిగిన సమావేశంలో శ్రీసత్యసాయి నూతన వ్యాయామ ఉపాధ్యాయుల కార్యవర్గాన్ని రాష్ట్ర వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం ఆదేశాల మేరకు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శ్రీసత్యసాయి జిల్లా వ్యాయామ ఉపాధ్యాయుల నూతన సంఘం అధ్యక్షులుగా శివకుమార్, చోళసముద్రం, కార్యదర్శిగా పి.డి.వెంకటేష్ తలమర్ల, గౌరవ అధ్యక్షులు రామకృష్ణ, గౌరవ ఛైర్మన్‌గా ఓబుళేసు, వర్కింగ్ ప్రసిడెంట్‌గా రవీంద్ర నాయక్, ఉపాధ్యక్షులుగా రాజేష్, రమేష్, వెంకటరమణ నాయక్, జాయింట్ సెక్రెటరీగా నరసింహమూర్తి, సూర్యనారాయణ, శివకుమార్, కోశాధికారిగా పి.డి.రామకృష్ణలను ఏకగ్రీవంగా ఎంపిక చేయడం జరిగిందని ఎన్నికల అధికారి జిల్లా సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు ఎల్.నాగరాజు, ఉమ్మడి జిల్లా వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం కార్యదర్శి కుమార్ రాజ్‌లు తెలిపారు. వీరు ఈ నూతన కార్యవర్గం ఎన్నిక పరిశీలకులుగా వ్యవహరించారు. నూతన కార్యవర్గం ఎన్నికైన సందర్భంగా ప్రత్యేక అభినందనలు తెలిపారు.

రాజకీయ స్వప్రయోజనాల కోసమే ఈ గొడవలు

కొత్తచెరువు, ఏప్రిల్ 02, ప్రభాతవార్త

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జనసేన నాయకులు

పుట్టపర్తి నియోజకవర్గంలో టిడిపి, వైసిపి పార్టీలు చేసిన అభివృద్ధి శూన్యమని, కొత్తనాయకత్వాన్ని అణగదొక్కే కుట్రలో భాగమే ఈ సవాళ్ళు, గొడవలు సృష్టిస్తున్నారని జన సేన నాయకులు పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రమైన కొత్తచెరువులోని జనసేన పార్టీ కార్యాలయంలో కన్వీనర్ పూలశివప్రసాద్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, అంతర్జాతీయంగా ప్రఖ్యాతి గాంచిన ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తిలో భగవాన్ సత్యసాయి బాబా ప్రతిష్టను నిన్నటి రోజు దెబ్బతీశారని, సత్యమ్మ ఆలయం ముందర చెప్పులు, టెంకాయలు విసురుకోవడం హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉన్నాయన్నారు. వైసిపి టిడిపి నాయకులు దాడి చేసుకోవడం వారి స్వప్రయోజనాల కోసమే తప్ప అభివృద్ధి కోసమేఅన్నారు. ఈ కార్యక్రమంలో నరేంద్రభూపతి, చల్లప్ప, ముత్యాలు, కరుణాకర్, తేజప్రతాప్, చిరంజీవి, నాగార్జున పాల్గొన్నారు.

ఆత్మబంధువులుగా నిలిచిన ఖిద్మత్ ఎ ఖల్క్ ట్రస్ట్

పుట్టపర్తిరూరల్, ఏప్రిల్ 02, ప్రభాతవార్త

బాలుడి మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహిస్తున్న దృశ్యం

రాష్ట్రం కాని రాష్ట్రం వచ్చి అనారోగ్యంతో 7 యేళ్ళ బాలుడు మృతి చెందగా ఖిద్మత్ ఎ ఖల్క్ ట్రస్ట్ వారు ఆత్మ బంధువులుగా నిలిచి అన్ని తామై అంత్య క్రియలు నిర్వహించారు. వివరాల ప్రకారం జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన క్రిష్‌పండిట్ (7) అనే బాలుడి ఆరోగ్యం సరిగాలేక శ్రీసత్యసాయి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో చూపించుకోవడానికి వచ్చారు. కాగా, ఆదివారం ఉదయం క్రిష్ పండిట్ మృతి చెందాడు. దీంతో ఆ బాలుడి మృతదేహాన్ని వారి ప్రాంతానికి తీసుకెళ్ళే స్థోమత లేక వారు స్థానిక ఖిద్మత్ ఎ ఖల్క్ ఛారిటబుల్ ట్రస్ట్ వారిని సంప్రదించడంతో వెంటనే స్పందించిన ట్రస్ట్ సభ్యులు షామీర్, షెక్షావలి, అలీ, చాంద్, సమీవుల్లా, నయాజ్‌లు అక్కడకు చేరుకొని బాలుడి మృతదేహానికి అమృత వాటర్ మారుతికి చెందిన వైకుంఠ రథం సహాయంతో అంత్యక్రియలు నిర్వహించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రమాదంలో మృతి చెందిన శ్రీనాథ్

బుక్కపట్నం రూరల్, ఏప్రిల్ 02, ప్రభాతవార్త

మండల పరిధిలోని గూనిపల్లి గ్రామం వద్ద హంద్రీనివా కాలువపై ఉన్న బ్రిడ్జి వద్ద ముదిగుబ్బ, పుట్టపర్తి ప్రధాన రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో శ్రీనాథ్ అనే వ్యక్తి మృతి చెందారు. ఎస్ఐ నరసింహులు అందించిన వివరాల ప్రకారం ముదిగుబ్బ వైపు నుండి బుక్కపట్నం వైపు వస్తున్న ఎపిఎస్‌ఆర్‌టిసికి చెందిన ఎపి02 జడ్ 0238 అను నెంబర్‌గా బస్సు డ్రైవర్ సిద్దేశ్వర అతివేగంగా, అజాగ్రత్తతో రావడం మూలంగా బుక్కపట్నం మండలం కృష్ణాపురం గ్రామానికి చెందిన శ్రీనాథ్ తన స్వగ్రామానికి వెళుతండగా ఈ దుర్ఘటన జరిగినట్లు తెలియజేశారు. బస్సు ద్విచక్రవాహనంను బలంగా ఢీకొనడంతో శ్రీనాథ్ తలకు బలమైన గాయాలయ్యాయని, వెంటనే అతనిని కదిరి ఆసుపత్రికని తీసుకెళతుండగా మార్గమధ్యలో చనిపోయినట్లు తెలియజేశారు. శ్రీనాథ్ భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

ఆలయానికి పూజా సామాగ్రి వితరణ

ఉరవకొండ, ఏప్రిల్ 2 ప్రభాతవార్త

వస్తువులను అర్చకునికి అందిస్తున్న గుదే శ్రీనివాసులు కుటుంబం

వజ్రకరూరు మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మి జనార్ధన వెంకటేశ్వర స్వామి ఆలయానికి ఈనెల 11న జరుగనున్న రథోత్సవాన్ని పురస్కరించుకొని వజ్రకరూరుకు చెందిన సాయిరాం వాటర్ ప్లాంటు యజమాని గుదే శ్రీనివాసులు, శేషరత్నమ్మ, వారి కుమారుడు గుదే శ్రీధర్‌బాబు, కోడలు లక్ష్మిజాన్సీ కుటుంబం 10వేల రూపాయలు విలువచేసే పూజా సామాగ్రి ఇత్తడి బిందె, ధర్మగంట, హారతి తట్టను అందజేశారు. ఆలయంలో ప్రత్యేక పూజల అనంతరం వాటిని అర్చకులు నరసింహకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తామన్నారు.

ఇస్లామిక్ బ్యాంక్ ఏర్పాటుకు కృషి చేయండి

శ్రీసత్యసాయి జిల్లా(వైద్యం), ఏప్రిల్ 02, ప్రభాతవార్త

నారాలోకేష్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న సైకిల్‌షాపు బాబా

రాష్ట్ర వ్యాప్తంగా ఇస్లామిక్ బ్యాంక్‌ను ఏర్పాటు చేసి వడ్డీ లేనిరుణాలు అందించడం ద్వారా మైనారిటీల అభివృద్ధికి కృషి చేయాలని కొత్తచెరువు మండల మైనారిటీ సంఘం నాయకుడు సైకిల్ షాప్ బాబా తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్‌ను కోరారు. ఆదివారం ధర్మ వరంలో యువగళం పాద యాత్రలో భాగంగా ఆయనను కలసి రాష్ట్రంలో అధిక శాతం మైనారిటీలు వ్యవసాయ భూములు లేక చిరు వ్యాపారాలపైనే ఆధారపడి జీవిస్తున్నారని, అందుకు ప్రైవేటు ఫైనాన్స్‌ల ద్వారా రుణాలు తీసుకొని అధిక వడ్డీలు కట్టలేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని మైనారిటీల జీవనోపాధిమెరుగుపరిచే నిమిత్తం వడ్డీలు లేని మైనారిటీ బ్యాంకులను స్థాపించి ఆదుకోవాలని ఆయన కోరారు.

పలు గ్రామాలలో గ్రామదేవతలకు బోణాలు

బత్తలపల్లి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త

ప్రత్యేక పూజలందుకుంటున్న నల్లలమ్మ

మండలంలోని పలు గ్రామాలలో ఆదివారం గ్రామస్థులు ఆయా దేవుళ్లకు బోణాలు సమర్పించి జంతుబలులు గావించారు. మండలంలోని జలాలపురం గ్రామంలో పోతలయ్యకు, గుమ్మళ్లకుంట గ్రామంలో భైరవునికి పోట్లమర్రిలో నల్లలమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలోని ప్రతి ఇంటి నుండి బాణం వండి దేవతలకు సమర్పించారు. అక్కడ పూజల అనంతరం జంతుబలులు నిర్వహించారు. ప్రతి యేడు ఉగాధి, శ్రీరామనవమి పండుగ అనంతరం పోతలయ్య, భైరవునికి బోణాలు సమర్పించడం ఆనవాయితీగా వస్తోందని ఆయా గ్రామాల ప్రజలు తెలిపారు. ఈ యేడు మంచి వర్షాలు కురిసి, సంవృద్ధిగా పంటలు పండాలని కోరకున్నట్లు గ్రామస్థులు తెలిపారు.

పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు

కొత్తచెరువు, ఏప్రిల్ 02, ప్రభాతవార్త

సోమవారం నుండి జరిగే 10వ తరగతి పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు ఎస్ఐ లింగన్న తెలిపారు. కొత్తచెరువులోని జిల్లాపరిషత్ బాలుర, బాలికల ఉన్నత పాఠశాల, శ్రీవిద్య పాఠశాలలో 10వ తరగతి పరీక్షలు జరగతున్న సందర్భంగా ఈ 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద చుట్టు ప్రక్కల 100 మీటర్ల పరిధిలో మొబైల్ ఫోన్‌లు నిషేధం, పరీక్షా కేంద్రాల చుట్టు ప్రక్కల 200 మీటర్ల పరిధిలో ఈ ఆంక్షలు కొనసాగుతాయన్నారు. పరీక్షల సందర్భంగా జిరాక్స్ సెంటర్లు, మధ్యాహ్నం వరకు మూసి వేయాలని ఎస్ఐ లింగన్న కోరారు.

లోకేష్ పాదయాత్రకు వందలాదిగా తరలి వెళ్లిన నాయకులు, కార్యకర్తలు

తాడిమర్రి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త

ర్యాలీగా వెళ్తున్న టీడీపీ నాయకులు, కార్యకర్తలు

బత్తలపల్లిలో ఆదివారం జరిగిన లోకేష్ సభకు వందలాది మందిటిడిపి నాయకులు తరలి వెళ్లారు. పలు గ్రామాల నుంచి తాడిమర్రికి చేరుకుని లోకేష్ పాదయాత్ర విజయవంతం కావాలంటూ నినాదాలు చేస్తూ పలు వాహనాల్లో తరలి వెళ్లారు.

ఆత్మకూరులో.. మండల పరిధిలోని ఆత్మకూరు గ్రామంలో బిసి సెల్ నాయకులు ముసుగు శ్రీనివాసులు ఆధ్వర్యంలో వందలాది మంది కార్యకర్తలు ర్యాలీగా వాహనాల్లో తరలి వెళ్లారు. టపాసులు పేల్చుతూ, హర్ష ధ్వానాల మధ్య బత్తలపల్లికి తరలి వెళ్లారు.

సర్వ శుభాలు కలిగే హనుమంత వాహనం

తాడిమర్రి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త

హనుమంత వాహనంపై దర్శనమిచ్చిన శ్రీవారు

ప్రజలందరికీ సర్వ శుభాలు కలిగే విధంగా శ్రీ లక్ష్మితారక చెన్నకేశవ స్వామి హనుమంత వాహనంపై గ్రామంలో ఊరేగించారు. అందంగా అలంకరించిన హనుమంతు వాహనంపై శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవస్వామి గ్రామంలో వీధుల్లో తిరిగారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జయరామయ్య, సంతోష్ శర్మ, హనుమంత వాహనం ప్రత్యేకతను ప్రజలకు వివరించారు. పలు రకాల పుష్పాలతో అందంగా అలంకరించిన స్వామి వారికి భక్తులు కొబ్బరి చెక్కెరతో తయారు చేసిన నైవేద్యాన్ని స్వామివారికి సమర్పించారు. ఫల పుష్పాలు, టెంకాయలు, కానుకలు స్వామివారికి అందజేసి తమ మొక్కులు తీర్చుకున్నారు.

నేటి నుండి ఒంటిపూట బడులు

-10వ తరగతి పరీక్షా కేంద్రాల పాఠశాలలకు సెలవు

-మిగిలిన పాఠశాలల్లో కొనసాగనున్న ఒంటిపూట బడులు

ఉరవకొండ, ఏప్రిల్ 2 ప్రభాతవార్త

వేసవి ఎండల తీవ్రత దృష్ట్య విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా ఈనెల 3వ తేది సోమవారం (నేటి) నుండి ఒంటిపూట బడులు ప్రారంభమవుతున్నాయి.

రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం మేరకు రాష్ట్ర పాఠశాల విద్యా కమీషనర్ సురేష్‌కుమార్ ఉత్తర్వులు వెలువరించారని అధికారులు తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలన్నీ 1 నుంచి 9వ తరగతి వరకు విద్యార్థులకు ఒంటిపూట బడులను ప్రతి రోజూ ఉదయం 7.45 గంటల నుండి మధ్యాన్నం 12:30 గంటల వరకు మాత్రమే నిర్వహించాల్సి ఉంటుంది. అయితే నేటి నుండి 10వ తరగతి విద్యార్థులకు ప్రధాన పరీక్షలు జరుగనున్న నేపథ్యంలో ఆయా పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు జరుగనున్న రోజుల్లో విద్యార్థులకు సెలవులు ప్రకటించారు.

రేపటి నుంచి శ్రీ మల్లేశ్వరస్వామి బ్రహోత్సవాలు

-5న శ్రీ భ్రమరాంబ మల్లేశ్వరస్వామి కళ్యాణోత్సవం -6న సాయంత్రం స్వామివారి బ్రహ్మరథోత్సవం



శ్రీ మల్లేశ్వరస్వామి ప్రధాన ఆలయం

శ్రీ మల్లేశ్వరస్వామి మూలవిరాట్

ఉరవకొండ, ఏప్రిల్ 2 ప్రభాతవార్త

ఉరవకొండ పట్టణంలోని చోళరాజుల కాలంలో నిర్మించినట్లు భావించే పురాతన శ్రీ మల్లేశ్వరస్వామివార్ల బ్రహోత్సవాలు ఈనెల 4వ తేది నుండి ప్రారంభం కానున్నాయి. స్వస్తిశ్రీ శ్రీ శోభకృత్‌నామ సంవత్సరం చైత్రమాస శుద్ధ త్రయోదశి మంగళవారం నుండి ప్రారంభమై 8వ తేది బహుళ విదియ శనివారం వరకు శ్రీశైలం అర్చకులు కొల్లి శివ ప్రసాద్ ఆధ్వర్యంలో ఉత్సవ కార్యక్రమాలు జరుగుతాయని ఆలయ అర్చకులు కొల్లి హంపయ్యస్వామి, దేవాలయ కమిటీ తెలిపింది. త్రయోదశి మంగళవారం ఉదయం సుప్రభాతసేవ మొదలు రుద్రాభిషేకం, గంగపూజ, యాగశాల ప్రవేశం, గణపతిపూజ, ధ్వజారోహణం, అంకురార్పణం, సాయంత్రం కలశ స్థాపన, గణపతి, వాస్తు, అవాహితస్వరదేవతా హోమాలు తదితర పూజలు జరుగనున్నాయి. 5న శుద్ధ చతుర్ధశి బుధవారం ఉదయం రుద్రాభిషేకం, మండపపునఃపూజ, గంగపూజ అనంతరం అభిజిత్ లగ్నం 11:45 గంటలకు శ్రీ భ్రమరాంబ మల్లేశ్వరస్వామివార్ల కళ్యాణ మహోత్సవం, మధ్యాన్నం గణారాధన, రాత్రి రుద్రహోమం అనంతరం శ్రీ బసవేశ్వర (నంది) వాహనోత్సవం జరుగనుంది. 6న శుద్ధ పౌర్ణమి గురువారం ఉదయం రుద్రాభిషేకం, రుద్రహోమం, సాయంత్రం శ్రీ మల్లేశ్వరస్వామివార్ల బ్రహ్మరథోత్సవం జరుగనుండగా గవిమఠ సంస్థానం ఉత్తరాధికారి జగద్గురు డా॥శ్రీ కరిబసవరాజేంద్ర మహాస్వామి విశిష్ట అతిథిగా హాజరు కానున్నారు. రాత్రి అక్కమహాదేవి జన్మదిన కార్యక్రమాలు జరుగుతాయని కమిటీ తెలిపింది. 7న బహుళ పాడ్యమి శుక్రవారం ఉదయం రుద్రాభిషేకం, ఆదిత్యాది నవగ్రహ హోమాలు, సాయంత్రం మృత్యుంజయ హోమము, అనంతరం రాత్రి లంకాదహనం, 8న బహుళ విదియ శనివారం కంకణ విసర్జన, ధ్వజా అవరోహణము, విజయ వసంతోత్సవ కార్యక్రమాలు జరుగుతాయని కమిటీ తెలిపింది.

ఆలయ పూర్వ చరిత్ర:

పట్టణంలోని స్థానిక శ్రీ మల్లేశ్వరస్వామి ఆలయంలోని లింగం బాల మల్లికార్జునస్వామిగా ప్రజలనుండి పూజలు అందుకుంటోంది. పూర్వం ఉరగాద్రిగా పిలువబడిన ఈ ప్రాంతానికి చెందిన బుద్ధి మాంద్యంగల కొల్లి వంశీయుడైన ఒక బాలుడు దుర్భర దారిద్ర్యంతో ఆదరించేవారులేక సంచరించేవాడని పూర్వీకుల కథనం. శ్రీశైల మల్లికార్జునుడిని దర్శించడానికి వెళుతున్న యాత్రికుల బృందం తమతోపాటుగా ఈ బాలున్ని శ్రీశైలం తీసుకెళుతుండగా అస్వస్థతకు గురికాగా ఎన్నో కష్టాలుఓర్చి శ్రీశైలం చేర్చి తిరుగు ప్రయాణంలో ఆ బాలున్ని మరిపించి ఆలయ గర్భగుడిలో వదిలి వచ్చేసినట్లు చెబుతారు. దీంతో దుఖిఃతుడైన బాలుడు అమాయకంగా స్వామివారిని తమ గ్రామం చేర్చాలని పట్టుబట్టగా మల్లికార్జునస్వామి బాలరూపంలో స్థానిక ఉరగాద్రికి చేర్చినట్లు చెబుతారు. స్వామివారి దర్శన స్పర్శ భాగ్యాలతో జ్ఞానం పొందిన ఆ బాలుడు స్వామివారి తిరుగు ప్రయాణానికి భోజనంతోపాటు తన తల్లిదండ్రులను తీసుకొస్తాననివెళ్లి తమవారితో రాగా అంతదాకా ఊరికి ఉత్తరానున్న చెన్నమల్లప్ప కొండ గుట్టపై కూర్చోనిఉన్న స్వామివారు అందరూ చూస్తుండగానే లింగ రూపం దాల్చినట్లు చెబుతారు. కోరిన వరాలను ఇచ్చే స్వామిగా ప్రజలు భావించడంతో చోళరాజులు దేవాలయాన్ని నిర్మించినట్లు కథనం.

అభాగ్యులపై వాత్సల్యం - ఆర్థికంగా చేయూత

- ఏప్రిల్ 15లోగా దరఖాస్తు చేసుకోవాలి

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త

విధి వంచితులకు ప్రభుత్వం అండగా నిలుసోత ంది. ఈ మేరకు ఎటు వంటి ఆదరణ లేక అభాగ్యులుగా మిగిలిన పిల్లలకు చేయూతనిచ్చేందుకు చకర్యలు చేపడుతోంది. వారి విద్య, వైద్య అవసరాలకు తీర్చేందుకు ఆర్థిక చేయూత అందించనుంది. ఈ నేపథ్యంలో మిషన్ వాత్సల్య పథకం ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రబుత్వాలు స్పాన్సర్షిప్ అందిస్తున్నాయి. నిరాధరణ, పేదరికం కారణంగా ఏ ఒక్క విద్యార్థి చదువుకు దూరం కాకూడదు అనే ఉద్దేశ్యంతో ఈ పథకాన్ని చేపట్టారు.

జిల్లాలో ఉన్న అపాధలే అభ్యూగేకచలే. తల్లి దండ్రులను కోల్పోయిన వారు, తల్లిదండ్రులు దూరమైన వారు పాక్షిక అనా ధలు(తల్లి లక తండ్రిని కోల్పోయిన వారు), విడాకులు పొందిన తల్లిదండ్ రులు ఉన్నవారు, కుటుంబం వదిలేసి5న, తల్లిదండ్రుల ప్రానాంతక వ్యాధి భారిన పడిన పేదరికంతో ఇంటి పెద్దలను కోల్పోయిన, బాలల న్యాయ ఆధా రణ, సంరక్షణ చట్టం-2015 ప్రకారం ఇల్లులేని పిల్లలకు ప్రకృతి వైపరీత్యానికి గురైన బాల కార్మికులు, అక్రమ రవాణా, దాడులకు గురైన బాలలు, బాల యాచకులు బాల్య వివాహ హెచ్ఐవి బాధిత పీడిత బాలలు దివ్యాంగులకు మిషన్ వాత్సల్య పథకం ద్వారా వారి అభివృద్ధికి ఒక్కొక్కరికి నెలకు 4వేల రూపాయలుచొప్పున ఆర్థిక సాయం అందిస్తున్నారు.

వార్షిక పరిమితి : జుగామీణ ప్రాంతాలలో కుటుంబ సంరక్షణ ఆదాయం 72వేలు, పట్టణ ప్రాంతాల్లో రూ.96వేలు విలువ రాదు. జెజే బోర్డు, బాలల సంక్షేమ కమిటీ కోర్టు లిఖిత పూర్వకంగా నమోదు చేసిన కారణాల ఆధారంగా అవసరాన్ని బట్టి స్పాన్సర్షిప్ పొడిగించ వచ్చు. స్పాన్సర్షిప్ అందు కుంటున్న బాలలను ఏదైనా వసతి గృహం, బాల సదనంలో చేర్పించిన తర్వాత సహాయం నిలిపి వేస్తారు. ప్రత్యేక అవసరాలు కలిగిన బాలల విషయంలో మినహా పాఠశాలలకు వెళజ్లు వారు పాఠశాల హాజరు 30 రోజులకు పైగా సక్రమంగా లేదని తేలిన పరిశీలించి తాత్కాలికంగా నిలిపివేస్తారు.

దరఖాస్తు పరిశీలన : సిడిపిఓ కార్యాలయాన్ని అందిన దరఖాస్తులన్నింటినీ మండల స్థాయి స్క్రూటీని కమిటీ (ఎంఆర్ఓ, ఎంపిడిఓ, ఎంఈఓ, సిడిపిఓ, ఐసిడిఎస్ సూపర్వైజర్) మీటింగ్‌లో దరఖాస్తు నిషితంగా పరిశీలించి అర్హత కలిగి ఎంపిక చేసిన ప్రతి దరఖాస్తులపై కమిటీ సభ్యులందరూ సంతకం చేసిన తర్వాత సదరు మీటింగ్ మినిట్స్‌తోపాటు దరఖాస్తులన్నింటిని జిల్లా మహిళా శిశు సంక్షేమ సాధికారత అధికారిని కార్యాలయానికి సమర్పించాలి. వీరు బాలుడి/బాలిక జనన ధ్రువీకరణ పత్రం, ఆధార్‌కార్డు, తల్లి ఆధార్‌కార్డు, తండ్రి ఆధార్‌కార్డు, తల్లి, తండ్రి డెట్ సర్టిఫికెట్, మరణం కారణం, గార్డియన్ ఆధార్, రేషన్‌కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, బాలుడు, బాలిక పాస్‌పోర్టు సైజ్ ఫోటో, స్టడీ సర్టిఫికెట్ ఆధాయ ధ్రువీకరణ పత్రం బ్యాంకు అకౌంట్ వివరాలు బాలుడు, లేదా బాలిక వ్యక్తిగత అకౌంట్ లేక తల్లి తండ్రి, సంరక్షకులతో కలిసిన జాయింట్ అకౌంట్ ఉండాలన్నారు.

ఎస్సీ, ఎస్టీ సంఘాల నాయకులు ముందస్తు అరెస్టు

గార్లదిన్నె, ఏప్రిల్ 2 ప్రభాతవార్త

ముందస్తుగా అదుపులోకి తీసుకుంటున్న పోలీసులు

గార్లదిన్నె, నార్పల మండలం బొం దలవాడకు చెందిన దళిత యువతి ర మాదేవి హత్యకు కారకుడైన నింధి తు డుపైన కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ గార్లదిన్నె వద్ద రోడ్లు దిగ్బంధం కార్యక్రమానికి దళిత సంఘాలు పిలపునిచ్చారు. ఈ నేపథ ం యలో ఆదివారం ఉదయం గార్ల దిన్నె పోలీసులు దళిత సంఘాల నాయకు ల ను ముందస్తుగా ఎస్ఐ సాగర్ అరెస్టు చేసి గార్లదిన్నె స్టేషన్‌కి తరలించారు. ఈసందర్భంగా బండారు కుళ్లాయప్ప మాట్లాడుతూ.. దళిత యువతిపై అఘాయిత్యానికి పాల్పడి, హత్య చేసిన నింధితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఉద్యమానికి అన్ని వర్గాలు మద్దతు ఇవ్వాలని కోరారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు బండారు కుళ్లాయప్ప, ఎస్సీ, ఎస్టీ పరిరక్షణ సమితి ఎం. కదిరప్ప, ఎమ్మార్పిఎస్ జెన్నే రామాంజినేయులు, జెన్నె మల్లికార్జున, ఎంఆర్‌పి ఎస్ కె.నాగరాజు దప్పు కళాకారుల సంఘం, ఎం.పల్లన్న, వికలాంగుల సంఘం, జె.ఓబులేసు, ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు.

నారాలోకేష్ పాదయాత్రను దిగ్విజయం చేద్దాం

- పార్టీ శ్రేణులకు మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి పిలుపు - పార్టీకి చేరిన పలువురు వైసీపీ కార్యకర్తలు

సమావేశంలో మాట్లాడుతున్న వైకుంఠంప్రభాకర్ చౌదరి

పార్టీ కండువాను వేసి సాదరంగా ఆహ్వానిస్తున్న దృశ్యం

అనంతపురం అర్బన్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త

అనంతలో నారా లోకేష్ పాదయాత్రను దిగ్విజయం చేద్దామని పార్టీ శ్రేణులకు మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్‌చౌదరి పిలుపునిచ్చారు. ఆదివారం తెలుగుదేశం అర్బన్ పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మంగళవారం ఉదయం నుంచి నారా లోకేష్ పాదయాత్ర నగరంలో ప్రారం భమవుతుందని, పెద్ద ఎత్తున నాయకులు, యువత, తెలుగు మహిళలు పాల్గొని దిగ్విజయం చేయాలన్నారు. నాయకుల వారీగా వారికి పలు బాధ్యతలను అప్పగించారు. నగరంలోని పలువురు కార్యకర్తలు, వైసీపీ తెలుగు దేశం పార్టీలోకి చేశారు. ఈసందర్భంగా వైకుంఠం ప్రభాకర్ చౌదరి వారికి పార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు.

పరీక్ష రోజు ఆత్మ విశ్వాసంతో ఉండాలి

- కెజిబివిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిసిడిఓ శాంత బాయి

శింగనమల, ఏప్రిల్ 2 ప్రభాతవార్త

విద్యార్థులతో మాట్లాడుతున్న జిసిడిఓ శాంతబాయి

కెజిబివి టీచింగ్ , నాన్ టీచింగ్ సిబ్బందితో మాట్లాడుతున్న జిసిడిఓ

నేటి నుంచి ప్రారంభం కానున్న 10వ తరగతి పరీక్షల రోజు విద్యార్థులు ఆత్మ విశ్వాసంతో ఉండాలని, జిసిడిఓ శాంతబాయి పేర్కొన్నారు. ఆమె మం డల కేంద్రంలోని కెజిబివి పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సంద ర్భంగా ఆమె విద్యార్థినీలతో మాట్లాడుతూ.. మనస్సులో ఎలాంటి అలజడు లు పెట్టుకోవద్దని ఇన్విజిలేటర్లు అందజేసే ప్రశ్న పత్రాన్ని ప్రశాంతంగా పరిశీలించి ప్రశ్నలను భాగా అర్థం చేసుకుని జవాబులు రాయాలన్నారు. ప్రశాంతంగానే ఆ దిశలో ఫలితాలు వస్తాయని, ఎలాంటి ఆందోళనలకు గురి కాకుండా మనస్సును ప్రశాంతంగా ఉంచుకోవాలని విద్యార్థులకు తెలిపారు. అనంతరం టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఉపాధ్యాయులందరూ ప్రతి విషయంలో పాలు పంచుకుని యూనిటీగా ఉండాలన్నారు. వంట వారు సుచి శుభ్రత పాటిస్తూ వంటలు చేయాలని పిల్లల ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో కెజిబివి ప్రిన్సిపాల్ ఝాన్సీ, టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆంగ్లభాష పట్ల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

యాడికి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త

కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థినీ, విద్యార్థులు

మండల కేంద్రంలోని విజన్ పాఠశాలలో "ద వరల్డ్ ఆఫ్ ఇంగ్లీష్" అనే కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ ఆంగ్లభాషపై పట్టును సాధించనిదే ఉద్యోగ అవకాశాలు లేవని ప్రతి రంగంలో ఇంగ్లీష్ తప్పనిసరి అయిందన్నారు. అందుకు అనుగుణంగా విజన్ స్కూల్‌లో విద్యార్థుల్లో ఇంగ్లీష్ అండ్ కమ్యూ నికేషన్ పట్ల ప్రావీణ్యం సాధించేందుకు కృషి చేస్తున్నామని అందులో భాగంగానే విద్యార్థులకు కొన్ని కార్యక్రమాల ద్వారా ఇంగ్లీష్‌భాష పట్ల కొంత మేర పట్టు సాధించామని తెలుపుతూ ప్రదర్శించిన కొన్ని ఆక్టివిటీస్ తల్లిదం డ్రులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. విద్యార్థులు చేసిన రోల్ ప్లేస్, స్కిట్స్ - స్పీకింగ్ ట్రీస్, నేషనల్ సింబల్స్, వాటర్ వార్స్ 2050, 7 వండర్స్ ఆఫ్ వరల్డ్, క్లీన్ లీ నేస్ ఈజ్ నెక్స్ టు గాడ్లినేస్, గోల్డెన్ వర్స్, హనేస్టీ ఈజ్ ద బెస్ట్ పాలసీ, గుడ్ బై జంక్ ఫుడ్, 7 వండర్స్ ఆఫ్ ఇండియా, ఉమెన్ ఎంపౌర్మెంట్, హూ ఈజ్ రెస్పాన్సిబుల్ తదితర ఇంగ్లీష్ లో చేసిన ఆక్టివి టీస్ తల్లిద ండ్రులను ఎంతగానో మంత్ర ముగ్ధులను చేశాయి. అలాగే మార్కులు మాత్రమే ప్రామాణి కం కాదని, ఇటువంటి స్కిల్స్ పిల్లల్లో వుంటనే భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలు మెండుగా వుంటా యని దాని కోసం కా ్యంపస్‌లో ఉన్నం తవరకు విద్యార్థులను ఇంగ్లీష్ లోనే కమ్యూనికేట్ చేస్తున్న విజన్ హైస్కూల్ ఉపాధ్యాయ బృందానికి , యాజమా న్యానికి తల్లిదండ్రులు ప్రత్యేక కృతజ్ఞతలు

యువగళం నారా లోకేష్‌కి ధర్మవరంలో అపురూప బహుమతి

అనంతపురం,
ఏప్రిల్ 2 ప్రభాతవార్త బ్యూరో

యువగళం పేరుతో నేసిన చిత్రాన్ని నారా లోకేష్‌కి బహుకరిస్తున్న నేతన్న

యువనతే నారా లోకేష్‌పై ధర్మవరం నేతన్నలు అంతులని అభిమానం చూపించారు. యువగళంకి నేతన్నలు యువధలమై అండగా నిలిచారు. చేనేత లో నైపుణ్యాన్ని ప్రదర్శించి, లోకేష్ ప్రతిరూపాన్ని యువగళం పేరుని పట్టుతో నేసి వస్త్రా రూపంలో తీసుకొచ్చారు. తొగట వీర క్షత్రియుడైన పుట్టూరు ప్రకాష్ అతని స్నేహితులు పట్టులో ఆత్మీయత కలనేసిన అపురూప బహుమతిని ధర్మవరం పట్టణము ఆధ్వర్యంలో నారా లోకేష్ అందు కున్నారు. బహుమతి అందించిన ప్రకాష్‌ని నారా లోకేష్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్, మాజీ ఎంపి నిమ్మల కిష్టప్ప, తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీలకు పోటీ పరీక్షలకు వెయ్యి కోట్లు కేటాయించాలి - గైబువల్లి

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త

గైబువల్లి

ముస్లిం మైనార్టీల విద్యార్థుల ఉన్నత విద్య, పోటీ పరీక్షల శిక్షణకు వెయ్యి కోట్లతో ప్రత్యేక నిధులు కేటాయించడండని ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్‌రెడ్డికి ఈవా అధ్యక్షులు షేక్ గైబువల్లి ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ముస్లిం మైనార్టీలకు చెందిన విద్యార్థులకు దేశ విదేశాలలో ఇంజనీరింగ్, మెడికల్, పిజి తదితర ఉన్నత విద్యకు సంబ ంధించి కోర్సులు అభ్యసించడానికి కోర్సు, హాస్టల్ ఫీజులు, మెటీరియల్స్ సంబంధించి సామాగ్రి కొనుగోలుకు సివిల్స్ (గ్రూప్స్), డిఎస్సీ, ఎస్సై, కానిస్టేబుల్ తదితర ఉద్యోగులకు సంబంధించి వెయ్యి కోట్లు ప్రత్యేక నిధులు కేటాయించాలని యూత్ ఎడ్యుకేషన్ ఎంప్లాయిమెంట్ అండ్ వెల్ఫేర్ అసోషియేషన్ అధ్యక్షుడు, హిందీ సేవాసదన్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి షేక్ గైబువల్లి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని పత్రికా ముఖంగా విన్నవించారు.

ప్రజా ఉద్యమాలను అణచివేసేందుకే అరెస్టులు

- నిర్బంధిస్తే న ఇజాలు దాగవు.. జేఏసి రాష్ట్ర అధ్యక్షులు సాకే హరి

రాప్తాడు, ఏప్రిల్ 2 ప్రభాతవార్త

సాకే హరిని అరెస్టు చేస్తున్న పోలీసులు

.ప్రజా ఉద్యమాలను అణచివే స్తూ, అక్రమ అరెస్టులు చేసినంత మాత్రాన నిజాలు దాగవని ఎ స్సీ, ఎస్టీ సంఘాల జేఏసి రాష్ట్ర అధ్యక్షులు సాకే హరి మండిపడ్డారు. ఎస్సీ, ఎస్టీలపై జరుగుతున్న దాడులు, హత్యలను ఖండిస్తూ.. జాతీయ రహదారుల దిగ్బంధం చేయాలని మందకృష్ణ మాదిగ పిలుపునిచ్చిన సందర్భంగా ఆదివారం తెల్లవారు జామున ఇంటిని చుట్టుముట్టి సాకే హరిని అదుపులోకి తీసుకున్నారు. ఎంత కాలం ఇలా అక్రమ అరెస్టులు చేస్తారని సాకే హరి ఇంటి తాళం తీయకుండా నిలదీశారు. అనంతరం సాకే హరిని రాప్తాడు పోలీసులు స్టేషన్‌కు తరలించారు. అనంతరం సాకే హరి విలేకరులతో మాట్లాడుతూ.. స్వాతంత్ర్య దేశమైన, భారత రాజ్యాంగంలో స్వేచ్ఛ, హక్కులు అందరికీ ఉన్నాయని వాటిని పూర్తిగా హరిస్తున్నారని వాపోయారు.

నారాలోకేష్ పాదయాత్ర ఏర్పాట్లు ముమ్మరం

సభా స్థలి ఏర్పాట్లను పరిశీలిస్తున్న టిడిపి నేతలు

శింగనమల, ఏప్రిల్ 2 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ యువనేత జాతీయప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర పనులుటీడీపీనేతలు ముమ్మరంగా చేపట్టారు. ఆదివారం నియోజ కవర్గ టూమెన్‌కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి మం డల కేంద్రంలో యువనాయకుడు నారా లోకేష్ పాదయాత్ర సభాస్థలిని బస చేసే ప్రాంతా లను రూట్‌మ్యాప్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆయన తోపాటు తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు, సి.వెంకటేష్, దాసరి గంగాధర్, మాజీ ఎంపిటిసి కుళ్లాయప్ప, శ్రీనివాసులు గౌడ్, ఎం.ఆదినారాయణ, గ్రామ కమిటీ అధ్యక్షులు బండి వెంకట నారాయణ, మహ్మద్‌గౌస్, జడేజా, విజయ్, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

సాయివిజ్ఞాన్ పాఠశాలలో సాంస్కృతిక కార్యక్రమాలు

అనంతపురం న్యూటౌన్,
ఏప్రిల్ 2 ప్రభాతవార్త

సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న దృశ్యం

స్థానిక 3వ రోడ్డులో ఉన్న సాయి విజ్ఞాన్ పాఠశాలలో సాంస్కృతిక కార్యక్రమాలునిర్వహించారు. ఇందులో భాగంగా పాఠశాల డైరెక్టర్లు సి.కరుణాకర్ బాబు, ఎంపి శ్రీనివాసులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.లావణ్య రామ్ పాల్గొన్నారు. ముందుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ.. పిల్లలకు కేవలం విద్యనే కాకుండా, క్రీడల్లో మాత్రమే కాకుండా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. పిల్లలు చక్కని నృత్య ప్రదర్శనను ప్రదర్శించడం జరిగింది. అలాగే పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రు తమ పిల్లలకు విలువలతో కూడిన విద్యను అందిస్తున్నందుకు యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు. తమ పిల్లలను ఎంతో చక్కని విద్యా వంతులుగా తీర్చి దిద్దుతున్నందుకు వారికి ఎంతో గర్వంగా ఉందని తెలిపరిచారు.

ఆర్ఈఎఫ్ అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులుగా బి.ప్రభాకర్

అనంతపురం న్యూటౌన్,
ఏప్రిల్ 2 ప్రభాతవార్త

నియామక పత్రం అందజేస్తున్న దృశ్యం

ఆర్ఈఎఫ్ రిజర్వేషన్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ ఆర్ఈఎఫ్ సమావేశంలో రిజర్వేషన్ ఎంప్లా యీస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ హెచ్.రామ చంద్ర, జిల్లా గౌరవాధ్యక్షులు కోటి మల్లేష్ అనం తపురం జిల్లా ఉపాధ్యక్షు లుడిగా బి.ప్రభాకర్ ఫిషరీస్, డిపార్ట్‌మెంట్ జూనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న బి.ప్రభాకర్‌ను ఏ కగ్రీవంగా ఎన్నుకుని రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రామచంద్ర చేతులు మీదుగా బి.ప్రభాకర్‌కు ఆదివారం నియామక పత్రాలు అందజేయడం జరింది. ప్రభాకర్ మాట్లాడుతూ.. రిజర్వే షన్ వర్గాల కోసం డాక్టర్ బిఆర్. అంబేద్కర్ మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలు కనుగుణంగా పనరి చేస్తారని మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు కోటి మల్లేష్ సాకే ప్రకాష్ సుధాకర్ కిరణం, తదితరులు పాల్గొన్నారు.

యువగళం పాదయాత్రను విజయవంతం చేయండి

- ముంటిమడుగు కేశవరెడ్డి పిలుపు

గార్లదిన్నె,
ఏప్రిల్ 2 ప్రభాతవార్త

మాట్లాడుతున్న ముంటిమడుగు కేశవరెడ్డి

గార్లదిన్నె మండల కేంద్రంలో యువనాయకుడు నారా లోకేష్ యువగళం పాదయాత్ర సభాస్థలిని, బస చేసే ప్రాంతాలను, రూట్ మ్యాప్‌ను పరిశీలిస్తు న్న, గార్లదిన్నె మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమా వేశం నిర్వహించి లోకేష్ పాదయాత్ర వివరాలను వివరిస్తూ విజ యవంతం చేయాలని కోరారు. శింగనమల నియోజకవర్గ ద్విసభ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి, గార్లదిన్నె మండలం నాయకులు ప్రతి ఒక్క గ్రామ పంచాయితీ తరపున పేరుపేరునా నాయకులకు కార్యకర్తలకు యువగళం పాదయాత్ర విజయవంతం చేయాలని ప్రతి ఒక్కరిని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ శింగనమల నియోజకవర్గ గార్లదిన్నె మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

అమడగూరు,
ఏప్రిల్ 2 ప్రభాతవార్త

వృద్ధులకు భోజనం వడ్డించిన దృశ్యం

మండలంలోని గాజులపల్లి వద్దవున్న శ్రీమాతృశ్రీ వృద్ధాశ్రమం లోని వృద్ధులకు ఆదివారం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అమడగూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉద్యాయులుగా విధులు నిర్వహిస్తున్న సహదేవరెడ్డి, మానసవీణల రెండవ కుమార్తె లిఖితారెడ్డి పుట్టినరోజును పురస్కరిం చుకుని వృద్ధాశ్రమం లోని వృద్ధులకు మిఠాయిలు అందచేసి అన్నదాన కార్య క్ర మాన్ని ఏర్పాటు చేశారు. లిఖితారెడ్డి నిండు నూరేళ్లు చల్లగా వుండాలని ఈ సందర్భంగా వృద్ధులు ఆశీర్వదించారు. అనంతరం ఆశ్రమ నిర్వాహకురాలు అరుణజ్యోతి ఉపాధ్యా యులతో మాట్లాడుతూ మహమ్మ దాబాద్‌లో నూతనంగా నిర్మిస్తున్న వృద్ధాశ్ర మానికి తమవంతు సహాయ సహకారాలు అందిం చాలని వారిని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పొట్ట విజయ్‌దేవరెడ్డి, వృద్ధులు పాల్గొన్నారు.

చీఫ్‌లు, డిఓలు, ఇన్విజిలేటర్లు పాఠశాలకు వెళ్లాలని ఇచ్చిన ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలి

అనంతపురం న్యూటౌన్,
ఏప్రిల్ 2 ప్రభాతవార్త

డిఇఓకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

పరీక్షలు లేని రోజుల్లో విధులు నిర్వహిస్తున్న చీఫ్‌లు, డిఓలు, ఇన్విజిలే టర్లు వారు పాఠశాలకు వెళ్లాలని ఇచ్చిన ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలని అనంతపురం జిల్లా విద్యాశాఖ అధికారిని ఫోర్టో, ఎపిఎస్ఈఎ, అపుస్ నాయకులు కోరారు. ఈ సందర్భంగా వారు డిఇఓకి వినతిపత్రం అందజేశారు.

4న క్రికెట్ టోర్నమెంట్

యల్లనూరు. ఏప్రిల్ 2 ప్రభాతవార్త

మండలం కేంద్రంలో ఈ నెల 4వతేదీ మంగళవారం క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించనున్నారు. మండల కేంద్రంలోని యువకులు గండికోట వినోద కుమార్ జ్ఞాపకార్థం ఈ టోర్నీని నిర్వహించనున్నారు. ఇందులో గెలుపొందిన మొదటి విజేత జట్టుకు 30 వేల రూపాయలు, రెండవ జట్టుకు 20 వేల రూపాయలను అందచేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

పూలదుకాణంలో చోరీ

యల్లనూరు. ఏప్రిల్ 2 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని మెయిన్‌రోడ్డులో వున్న మసూద్‌వలి అనే వ్యక్తికి చెందిన పూలదుకాణంలో శనివారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు 2 లక్షల 40 వేల రూపాయల నగదును చోరీ చేశారు. వివరాలు ఇలా వున్నాయి. మసూద్‌వలి పూలవ్యాపారంలో వచ్చిన డబ్బును దుకాణంలో పెట్టి తాళం వేసి ఇంటికి వెళ్లాడు. ఆదివారం ఉదయం దుకాణం వద్దకు వచ్చి చూడగా దుకాణం తాళం తీసి వుండడాన్ని గమనించి లోనికి వెళ్లి చూడగా డబ్బుల పెట్టెలోని నగదు కనిపించలేదు. దాదాపు రెండు నెలల నుండి దాచి పెట్టిన సొమ్ము 2.40 లక్షల రూపాయలను గుర్తుతెలియని వ్యక్తులు దొంగలించినట్లు తెలిపారు. ఈ సంఘటనపై బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

.యాడికిలో గడ్డివాములు దగ్ధం - రూ.2 లక్షలు నష్టం

యాడికి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త

గడ్డివామి దగ్ధమవుతున్న దృశ్యం

మండల కేంద్రంలోని సినియా థియేటర్ ఎదురుగా వున్న స్మశానవాటిక సమీపంలోని తోట నారాయణరెడ్డి, కోడూరు సోమశేఖర్‌రెడ్డి, పాపిరెడ్డిగారి నారాయణండ్డిలకు చెందిన గడ్డివాములు ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదం సంభవించి దగ్ధమైనట్లు స్థానికులు తెలిపారు. గడ్డివాములు అగ్ని ప్రమాదానికి గురికావడంతో స్థాని కులు చుట్టుపక్కల వారు హుటాహుటిన వచ్చి ట్యాంకర్లతో నీళ్లు తెచ్చి మంటలను ఆర్పే ప్రయత్నం చేశారు. అగ్ని మాపక సిబ్బంది 2 గంటల నుండి మంటలను అదుపులోకి తెచ్చేందుకు ప్రయత్నించారు. మంటలు అదుపులోకి రాలేదని స్థానికులు తెలిపారు. పశుగ్రాసం విలువ దాదాపు 2 లక్షలకు పైగా నష్టం వాటిల్లిందని అంచనా వేశారు. ఎస్ఐ గురుప్రసాద్‌రెడ్డి సిబ్బందితో హుటాహుటిన సంఘటనా స్థలా నికి చేరుకుని పరిస్థితి చక్కదిద్దే ప్రయత్నం చేశారు. అయితే ఈ సంఘటన ప్రమాదవశాత్తు జరిగిందా లేక ఉద్దేశ్య పూర్వకంగా జరిగిందా అన్నది తెలియాల్సి వుంది.

48వ రాష్ట్ర కౌన్సిల్‌లో రాష్ట్ర కార్యదర్శిగా రెండవ సారి ఏకగ్రీవంగా ఎన్నికైన కోటేశ్వరప్ప

అనంతపురం న్యూటౌన్,
ఏప్రిల్ 2 ప్రభాతవార్త

సమావేశానికి హాజరైన దృశ్యం

విజయవాడలో జరిగిన 48వ రాష్ట్ర కౌన్సిల్‌లో రాష్ట్ర కార్యదర్శిగా రెండవ సారి ఏకగ్రీవంగా ఎన్నికైన కోటేశ్వరప్ప, రాష్ట్ర కార్యవర్గ సభ్యులడిగా ఏకగ్రీవ ంగా ఎం.వి.మారుతి శ్రీనివాస్ (శ్రీ సత్యసాయి జిల్లా), ఎన్.దేవేం ద్రమ్మ (అనంతపురం జిల్లా) ఎన్నిక కావడం జరిగింది. ఎన్నికైన వి.కోటేశ్వ రప్ప మాట్లాడుతూ.. అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాలో ఆంధ్రప్రదేశ్ ఐ క్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మరింతగా ఉపాధ్యాయుల చెందకు వెళ్లి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తుందని తాను ఎన్నికైనందుకు ఆనందాన్ని వ్యక్త పరుస్తూ మరింతగా ముందుకు వెళ్తామని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి గోవిందరాజులు అధ్యక్షులు లింగమయ్య పరిశీలకుడు చిత్తప్ప, శ్రీసత్యసాయి జిల్లా అధ్యక్షులు జయచంద్రరెడ్డి, ప్రధాన కార్యదర్శి కె.నాగేంద్ర పాల్గొని అభినందనలు తెలియజేశారు.

బోరువెల్‌కు విద్యుత్ తీగలు తగిలి ఒకరు మృతి

ఆత్మకూరు ఏప్రిల్ 2 ప్రభాతవార్త

మృతి చెందిన డ్రైవర్ పెన్నప్ప

ఆత్మకూరు మండల పరిధిలోని పి.కొత్తపల్లి వద్ద రైతు పొలంలో బోరు వేయడానికి వెళ్లిన బోరు వాహనానికి ప్రమాదవశాస్తు విద్యుత్ తగిలి ఒకరు మృతి,ఒకరుకు తీవ్రంగాయపడిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది.స్థానిక ఎస్ఐ రంగడు యాదవ్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.పి.కొత్తపల్లి గ్రామానికి చెందిన ఒక రైతు పొలంలో బోరువేయడానికి వెళ్లిన బోరు వాహనానికి ప్రమాదవశాస్తు విద్యుత్ తీగలు తగిలి అందులో ఉన్న వాహనం డ్రైవర్ బోయ పెన్నప్ప (55)అక్కడిక్కడే మృతి చెందగా,మరో కార్మికుడు భాషా తీవ్రగాయాలు కావడంతో మెరగైన చికిత్స కోసం జిల్లా ఆ

04ATP02_04ATP02.qxd 02-04-2023 PM 11:24 Page 1

వ్యవస్థాగతమైన చర్యలతో చేనేత పరిశ్రమను ఆదుకుంటాం

మంగళగిరి చేనేత విధానాన్ని అమలు చేస్తాం - చేనేత సబ్సిడీలను పునరుద్ధరిస్తాం - జిఎస్‌టి రద్దుకు కృషి - చేనేత నిర్వహణకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ - చేనేత పరిశ్రమను దత్తత తీసుకుని అభివృద్ధి పరుస్తా - చేనేతల ఆత్మీయ సమావేశంలో నారా లోకేష్ హామీల వర్షం

మాట్లాడుతున్న నారా లోకేష్

లక్ష్మీదేవి చిత్రపటం రూపొందించిన పట్టు వస్త్రాన్ని ఆవిష్కరిస్తున్న నారా లోకేష్

ధర్మవరం టౌన్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త

ఆత్మహత్యలకు పాల్పడిన చేనేత కార్మికుల కుటుంబాల కు నామమాత్రపు పరిహారం ఇచ్చినంత మాత్రాన పరిశ్రమ అభివృద్ధి చెందదని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. కార్మికుడు ఆత్మహత్య చేసుకున్న తరువాత ఆదుకునేబదులు చనిపోక ముందే ఆదుకుంటే ఒక కుటుంబాన్ని నిలబెట్టినట్లు అవుతుందన్నారు. తాము అధికారంలోకి వస్తే వ్యవస్థాగతమైన చర్యలు చేపట్టి చేనేత పరిశ్రమను అన్ని విధాలా ఆదుకుం టామని ఆయన బరోసా ఇచ్చారు. యువగళం పాదయాత్ర సందర్భంగా ఆదివారం ధర్మవ రంలో జరిగిన చేనేతల ఆత్మీయ సమావేశం లో ఆయన మాట్లాడారు. చేనేత కార్మిక సంఘాల నాయకులు, చేనేత కార్మికులు, ఆత్మహత్యలకు పాల్పడిన కార్మికుల కుటుంబ సభ్యుల ద్వారా చేనేత పరిశ్రమ ఎదుర్కొ ంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పరిశ్రమ ఎదుర్కొం టున్న సంక్షోభానికి గల కారణాలపై ఆయన ఆరా తీశారు. అనంతరం ఆ యన మాట్లాడుతూ చేనేత పరిశ్రమ అభివృద్ధి పట్ల తనకు అవగాహన ఉందన్నారు. మల్బరీ రైతులను తగినవిధంగా ప్రోత్స హిస్తే కావలిసినంత పట్టు దారం లభిస్తుందన్నారు. పట్టురైతు నుండి చేనేత కార్మి కుని వరకూ ప్రోత్సా హకాలతో పాటు సబ్సీ డీలను ఇస్తే మగ్గాల నిర్వహణ సులభతరం అవుతుం దన్నారు. ఈ ప్రభుత్వం వాటిని అమలు చేయకపో వడంతోనే పట్టు దారం ధర విపరీతంగా పెరిగి పరిశ్రమ సంక్షోభానికి గురైందన్నారు. వైసిపి పాలన లోనే ధర్మవరంలో 53 మంది చేనేత కార్మికులు ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలియగానే ఆయన కలత చెందారు. దీనికి కారణం ఎవరని ఘాటుగా ప్రశ్నించారు. గత ప్రభుత్వ పాలనలో చంద్రబా బునాయుడు చేనేత పరిశ్రమ అభివృద్ధికి పలు విధాలుగా ప్రోత్సహించిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. మగ్గాలు,పట్టుదారం, రంగుల కొనుగోలుకు సబ్సిడీ ఇచ్చినట్లు తెలిపారు. వర్క్‌షెడ్ నిర్మాణానికి తాము ఇప్పటికీ కట్టుబడి నట్లు ఆయన తెలిపారు. తాము మంగళగిరిలో అమ లులో ఉన్న చేనేత విధానాన్ని రాష్ట్రం అంతటా అమలు చేస్తామని బరోసా ఇచ్చారు. ప్రస్తుత ప్రభుత్వం అనుసరిస్తున్న చేనేత వ్యతిరేక విధానాల వల్లనే పరిశ్రమ కుదేలు అయ్యిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఎంతమం దికి నేతన్న నేస్తం పథకం వర్తిస్తోందని ఆయన ప్రశ్నిం చారు. చేనేతపరి శ్రమకు, మరమగ్గాల వ్యవస్థకు తోడా ఉండాలని ఆయన స్పష్టం చేశారు. తాను శాసన మండలిలో చేనేత పరిశ్రమ నిర్వీర్య ంపై ప్రశ్నించగా సంబందిత మంత్రి నుండి ఎలాంటి సమాధానం రాలేద న్నారు. మంత్రితోపాటు ముఖ్య మంత్రికీ చేనేత పరిశ్రమపై ఆవగాహన లేకపోవడం మనదురదృష్టమని వాపోయారు. సమస్యలపై అవగాహన లేని వ్యక్తి ముఖ్య మంత్రి అయితే కలిగే ఇబ్బందులు అన్నీఇన్నీ కావన్నారు. పాలు ఇచ్చే ఆవును కాదని తన్నే దున్నపో తును తెచ్చుకున్నట్లు ఉందని ఆయన ఎద్దేవా చేశారు. ఈ సారి ఎన్నికల్లో పాలు ఇచ్చే ఆవును తెచ్చు కుందామని ఆయన పిలుపుని చ్చారు. పంటలకు గిట్టుబాటు ధరలేదని, అయితే గంజాయికి మాత్రం బలే గిట్టుబాటు కల్పిస్తు న్నారని ఆయన విమర్శించారు. చేనేత ఉత్పత్తులపై విధించిన జిఎస్‌టి రద్దుకు కృషి చేస్తామని ఆయన బరోసా ఇచ్చారు. చేనేత వస్త్రాలకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించి గిట్టుబాటు ధర వచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. కార్పొరేట్, చేనేత మగ్గాలు, పవర్‌లూమ్స్‌ల కువేరు వేరుగా పాలసీలను తీసుకవ స్తామని తెలిపారు. చేనేత మగ్గాలపై ఆధారపడే కుటుంబాలకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్‌ను సరఫరా చేస్తామని తెలిపారు. రాష్ట్రాభివృద్ధికి పరిశ్రమలు అవసరమని తేల్చిచెప్పారు. వ్యవసా యానికి పరిశ్రమలుతోడైతే అభివృద్ధి సాధ్యమని తెలిపారు. ప్రస్తుత ప్రభు త్వం పట్టు రైతులకు రూ.65 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం బకాయి పడిందని, తాము అధికారంలోకి రాగానే దాన్ని చెల్లిస్తామని హామీ ఇచ్చారు. ఆత్మహ త్యలకు పాల్పడిన చేనేత కార్మికుల కుటుంబాలకు రూ.10 లక్షల పరిహారం అందిస్తామని తెలిపారు. తాను ఇచ్చిన చేనేత హామీలను తమ పార్టీ మ్యానుఫెస్టోలో పొందుప రుస్తామని తెలిపారు. ఈ సందర్భంగా దేవరపల్లి రాములమ్మ మాట్లాడుతూ చేనేత పరిశ్రమ గిట్టుబాటు కాకపోవడంతో పెరిగిన అప్పల బాదను తట్టుకోలేక గుండెపోటుతో తన భర్త చనిపోయారని ఆవేదన వ్యక్తం చేసింది. తన ఇద్దరు పిల్లలను చదివించుకో లేని దుస్థితి కలిగిందని. తనను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇందుకు స్పందించిన లోకేష్ ధైర్యంగా ఉండాలని సూచిస్తూ ఇద్దరు పిల్లలను తాను చదివిస్తానని బరోసా ఇచ్చారు. ఎపి చేనేత కార్మిక సంఘం నాయకుడు పోలా రామాంజనేయులు మాట్లా డుతూ చేనేత పరిశ్రమ పేదలది కాగా మరమగ్గాలు ధనవంతులవని తెలి పారు. సెరిఫెడ్ సంస్థను పునరుద్ధ రించాలని,బడ్జెట్లో అధికంగా నిధులు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. అన్ని కులాలకు ఉపాధి కల్పి స్తున్న చేనేత పరిశ్రమకు ఊతం ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. జింకా చలపతి మాట్లా డుతూ చారిత్రాత్మకమైన ఈ పరిశ్రమను అభివృద్ధి పథంలో నడిపించాలని కోరారు. చేనేత రిజర్వేషన్ చట్టాన్ని విధిగా అమలు చేస్తే చేనేత పరిశ్రమ మనగలు గుతుందన్నారు. ఈ సందర్భంగా పలువురు చేనేత కార్మికులు పలు సమస్య లతో పాటు వాటి పరిష్కారానికి సలహాలు ఇచ్చారు. అనంతరం చేనేత కళాకారులు మగ్గాలతో నేసిన లోకేష్ చిత్రపటం కలిగిన పట్టు వస్త్రంతో పాటు లక్ష్మీదేవి చిత్రపటం ఉన్న పట్టు చీరను ఆవిష్కరించారు. పలువురి నుండి వినతి పత్రాలను స్వీకరించారు. కార్యక్రమ ంలో నియోజకవర్గ ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్, పరిటాల సునీత, మాజీ ఎంపి నిమ్మల కిష్టప్ప, ఫణికుమార్, పరిసే సుధాకర్, విజయకుమార్‌తో పాటు పలువురు నాయకులు, చేనేత కార్మికులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను వివరిస్తూ.. సమస్యలను అడిగి తెలుసుకుంటూ..

- నారాయణ పురంలో గడపగడపలో ఎమ్మెల్యే అనంత

అనంతపురం సిటీ, ఏప్రిల్ 2 ప్రభాతవార్త

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మూడున్నరేళ్ల పాలనలో చేపట్టిన సంక్షేమ పథ కాలను వివరిస్తూ ఇదే సందర్భంలో స్థానికుల నుంచి సమస్యలను అడిగి తెలుసుకుంటూ నారాయణపురం పంచాయితీలో అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. అర్బన్ నియోజకవర్గ పరిధిలోని నారాయణపురం పంచాయితీలోని తపోవ నంలో ఆదివారం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి స్థానిక నేతలతో కలిసి గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి ఆయా కుటుంబాలకు చేకూరిన లబ్దిని వివరించారు. ఈ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మూడున్నరేల్ల పాలనలో ప్రతి ఇం టికీ అర్హత ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందించడం జరిగిందన్నా రు. అదే విధంగా ముఖ్యమంత్రి సహకారంతో నారాయణపురం పంచా యితీలో రోడ్లు, డ్రైనేజీలు పెద్ద ఎత్తున ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి ఇంటి ముందు సిమెంట్‌రోడ్డు, డ్రైనేజీని ఏర్పాటు చేస్తామని ఇప్పటికే 90 శాతం పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. స్థానికులు తీసుకొచ్చిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపిపి వరల క్ష్మి, జడ్పిటిసి చంద్ర, జెసిఎస్ కన్వీనర్ ఆలమూరు శ్రీనివా సరెడ్డి, బిసి విభాగం జోనల్ కమిటీ అధ్యక్షులు బిసి రమే ష్‌గౌడ్, యువజన విభాగం రీజనల్ కోఆర్డినేటర్ బిసి రమేష్‌గౌడ్, యువజన విభాగం జిల్లా అ ధ్యక్షులు ఉమ్మడి మధ న్‌మోహన్‌రెడ్డి, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్, నాయీబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్లు గౌస్‌బేగ్, శ్రీనివాసులు, ఎంపిటిసి నాగేంద్ర, వైసీపీ నేతలు జగన్‌మో హ న్‌రెడ్డి, మల్లెల వేణుగోపాల్, బి.మధన్ మోహన్‌రెడ్డి, కృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహిళకు సంక్షేమ పథకాన్ని వివరిస్తున్న ఎమ్మెల్యే అనంత

మహిళలకు ఆపన్నహస్తం వైఎస్ఆర్ ఆసరా - ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

మెగా చెక్కు అందచేస్తున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

హాజరైన డ్వాక్రా సంఘాల మహిళలు

నార్పల రూరల్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త

మహిళలకు ఆపన్నహస్త ం వైఎస్ఆర్ ఆసరా అని శింగనమల ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి పేర్కొన్నారు. మండల కేం ద్రం లోని హైస్కూల్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన వైఎస్ఆర్ ఆసరా మూడవ విడత పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథి గా హాజరయ్యారు. ముందుగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మో హన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి మాట్లాడు తూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మహిళల సంక్షే మం కోసం అనేక పథకాలను అమలు చేస్తున్నారన్నారు. మహిళలను ఆర్థికంగా సామా జికంగా ముందుకు నడిపిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్ మోహ న్‌రెడ్డి అన్నారు. అక్కచెల్లెమ్మ లకు వైఎస్ఆర్ ఆసరా మూడవ విడత లో భాగంగా మండల లోని 1307 సంఘా ల్లోని 14,500 మంది సభ్యులకు 9.48 కోట్ల రూపాయల మెగా చెక్కును ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డుచైర్మన్ నార్పల సత్య నారాయణరెడ్డి, మండల కన్వీనర్ నిట్టూరు రఘునాథ్‌రెడ్డి, రాష్ట్ర నాటక అకాడమీ చైర్‌పర్సన్ హరిత రాజగోపాల్, జిల్లా పరిషత్ వైస్‌చైర్ పర్సన్ వేదాంత నవరత్నమ్మ, మండల అధ్యక్షులు నాగేశ్వ రరావు, సర్పంచు మన్నీల సుప్రియ, ఉపసర్పంచు గవ్వల శ్రీరాములు, వైసిపి కార్యకర్తలు, డా వ్రాక్రా సంఘాల మహిళలు పాల్గొన్నారు.

చెన్నేకొత్తపల్లి మండలం చందమూరులో లోకేష్ యువగళం అల్ల నేరేడు చెట్లకు నిప్పు పెట్టింది

- తోటను పరిశీలించి బాధితుడితో మాట్లాడిన ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

కాలిన తోటను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

చెన్నేకొత్తపల్లి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త

చెన్నేకొత్తపల్లి మండలం చందమూరు గ్రామంలో రైతు ఆదినారాయణరెడ్డికి చెందిన తోటలో 60 అల్ల నేరేడు చెట్లకు లోకేష్ యువగళం నిప్పు పెట్టింది. శనివారం మధ్యాహ్నం 12 గటలకు లోకేష్ పాదయాత్ర అలా వెళ్లగానే వెనక ఉన్న యువగళంలోని కొందరు ఆదినారాయణరెడ్డి తోటలోకి ప్రవేశించి అల్ల నేరేడు చెట్లకు నిప్పు ఎట్టారు. ఎమ్మెల్యే తోపుదుర్తిప్రకాష్‌రెడ్డి ఆదివారం తోట ను పరిశీలించి బాధితుడితో మాట్లాడారు. రైతు ఆదినారాయణరెడ్డి మాట్లా డుతూ.. లోకేష్ అలా ముందుకు వెళ్లగానే వెనుక ఉన్న కొందరు తన తోట లోని అల్లనేరేడు చెట్లకు నిప్పు పెట్టారని వాపోయాడు. ఎమ్మెల్యే తోపు దుర్తి ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ.. కదిరి, పుట్టపర్తి, రాప్తాడు నియోజకవరా గ్లో లోకేష్ రెచ్చగొడుతూ చిచ్చు పెట్టాడన్నారు. టెంట్ వేసుకున్న చోట, మీటింగ్ పెట్టుకున్న చోట ఏమిజరు గు తుందో గమనించు కుంటే ఆయనకు మంచిదన్నారు. నీ మనుషులు,మీటింగ్ వచ్చిన మనుషులో ఇలా అల్ల నేరేడు చెట్లకు నిప్పు పెట్టడం ఎంత వరకు సమంజసం. ఇలాంటి చర్యలకు పాల్పడ కూడదనే తెలివి నీకుండాలి, మీకు తెలీ కుండా జరిగి ఉంటే వారికైనా బుద్ధి చెప్పండి, భవిష్యత్తులో ఇలాం టి ఘటనలు జరగకుండా చూ సుకోండి, బాధిత రైతుకు ప్రభు త్వం నుంచి పరిహారం అందే లా చర్యలు తీసుకుంటా మన్నా రు.

ఇలా ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారని చూపిస్తున్న లోకేష్

- అవినీతిని ప్రశ్నిస్తు ముందుకు అడుగులు

ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారని చూపిస్తున్న లోకేష్

అనంతపురం ఏప్రిల్ 2 ప్రభాతవార్త బ్యూరో

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగలం పేరుతో చేస్తున్న పాదయాత్ర ఆదివారం నాటికి 58 రోజులు పూర్తి అయ్యింది. అనంతపురం జిల్లాలో కదిరి, పుట్టపర్తి, రాప్తాడు నియోజకవర్గాల మీదుగా యువగళ: పాదయాత్ర ముందుకు సాగుతూ ఆదివారం ధర్మవరం నియో జకవర్గంలో కొన సాగింది. నారా లోకేష్‌కు దారి పొడవునా వివిధ వివిధ కులాలు, వివిధ సామాజిక వర్గాలు, కలుసుకున్నారు. వారి సమస్యలు వి న్న తరువాత ఒక వైపు వైసీపీ ప్రభుత్వాన్ని, స్థానిక ఎమ్మెల్యే పై ఆరోపణలు సంధిస్తూ మరొకవైపు టిడిపి ప్రభుత్వం అధజకారంలోకి వస్తే సమస్యలు పరిష్కరిస్తామని లోకేష్ చెబుతున్నారు. టిడిపి ప్రభుత్వం అదజఆకరంలో ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి కార్యక్రమాలు ఇవిగో అని సెల్పిలో కూడా దిగుత న్నారు. అనంతపురం జిల్లాలో హంద్రీనీవా సుజల స్రవంతి కాలువ వద్ద, కియా కార్ల ఫ్యాక్టరీ వద్ద నారా లోకేష్ సెల్పి దిగటం మనించ దగ్గ విష యం. ఇదే సమయంలో స్థానిక వైసీపీ ఎమ్మెల్యే అవినీతి అక్రమాలని ప్రశి స్తున్నారు. ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి అవినీతి అక్ర మాల ని ప్రశ్నించారు. ధర్మవరం ఎమ్మెల్యే అక్రమాలని కూడా నారా లోకేష్ ప్రశ్నిం చారు. ధర్మవరం ప్రాంతంలో నారా లోకేష్ పాదయాత్ర నిర్వహి స్తున్న సమయంలో ఇసుక లోడ్ స్తో ఉన్న టిప్పర్లు వెళ్తున్న దాన్ని చూపిస్తు ధర్మవరం ఎమ్మె ల్యే కేతిరెడ్డి వెంకట రామిరెడ్డి ఇస కని చిత్రావతి నుంచి అక్ర మం గా తరలిస్తున్నారని చూపి స్తూ నారా లోకేష్ సెల్పీ తీసు కున్నా రు. ఇది చర్చనీయాంశం అయిం ది. అలాగే ధర్మవరం రూరల్ మండలంలో 902 నుంచి 909 సర్వే నెంబర్స్‌లో ఎర్రగుబట్ట పై ఉన్న 15 ఎకరాలని దొంగ పత్రాలు స్పంచి అక్రమించు కున్నారని ఎమ్మెల్యే కేతిరెడ్డిపై నారా లోకేష్ పలు ఆరోపణలు సందించారు. గతంలో ధర్మవరం మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్య నారా యణ కూడా ఇదే ఆరోపణలపై స్పందించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం నారా లోకేష్ ఆరోపణలు చేయటంతో పాటు టిడిపి ప్రభుత్వం అధికారం లోకి వైస్తే ఎమ్మెల్యే వెంకటరామిరెడ్డి భూ దందాలపై విచారణ జరిపిస్తామని చర్యలు తీసుకుంటామని ప్రకటించటం చర్చనీయాంశంగా మారింది.

రణరంగం ఘటన దురదృష్టకరం

- పూర్తి బాధ్యత వైకాపాదే - మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

మాట్లాడుతున్నమాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

శ్రీసత్యసాయిజిల్లా, ఏప్రిల్ 02, ప్రభాతవార్త ప్రతినిధి:

ఏప్రిల్ 1వ తేదిన పుట్టపర్తిలోని సత్యమ్మ దేవాలయం సర్కిల్ నందు జరిగిన రణరంగం ఘటన దురదృష్టకరమైదిగా మాజీ మంత్రి పల్లె రఘు నాథ్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఆయన తెదేపా కార్యాలయం నం దు విలేకరులతో మాట్లాడుతూ, శనివారం ఆధ్యాత్మికకేంద్రమైన పుట్టపర్తి లో మనస్సు నుకలచి వేసే కొన్ని సంఘటనలు చోటు చేసుకున్నా యని ఆవేదన వ్యక్తం చేశారు. మార్చి 21వ తేది నుండి 26వ తేది వరకు జరిగిన నారా లోకేస్ యువగళం పాదయాత్రలో భాగంగా ఓడిసి నందు జరిగిన బహి రంగ సభలో ఈ నాలుగు సంవత్సరాలలో పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి అవినీతిపై ఆయన ప్రజలకు వివరించడం జరిగిందన్నారు. ము ఖ్యంగా బిల్డర్ల దగ్గర వసూళ్ళు, ల్యాంగ్ గ్రాబింగ్, లే ఔట్లలో వసూళ్ళకు పాల్ప డుతున్న వైనంను ఎండగట్టారని, ప్రతిపక్షంగా అది తమ బాధ్యత అన్నారు. అందుకుగాను శ్రీధర్ రెడ్డి మరుసటి రోజు ఇష్టానుసారం అసభ్యక ర రీతిలో నారాలోకేష్‌ను, తనను తీవ్ర పదజా లంతో, ఏకవచనంతో సంబో ధిస్తూ మాట్లాడడం పట్ల తమ మనస్సులను కలచివేసిందని, అందుకు గాను తాము కూడా తగిన విధంగా సమాధానం చెప్పామన్నారు. దీనిపై ఆయన స్పంది స్తూ సత్యమ్మ గుడి వద్దకు వచ్చి ప్రమాణం చేయాలని, లేదా తెలు గుదేశం పార్టీ కార్యాలయానికి రమ్మంటారా? లేదా లోకేష్ క్యాంపై ట్‌కు రమ్మంటా రా? అంటూ రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యాలు చేశారన్నారు. ఇప్పటి వరకు అధికార ప్రతిపక్షాలు కూర్చొని మాట్లాడే పరిస్థితి లేదన్న విషయాన్ని ప్రజలు గమనించాలన్నారు. ఇటువంటి తరుణంలో ఇంగి త జ్ఞానం లేకుండా చర్చకు రమ్మనడం తప్పని, ఆయన చేసిన సవాలుకు ప్రతిపక్ష నేతగా తాము కూడా స్వీకరించి ఏప్రిల్ 1వ తేదిన సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించామన్నారు. అయితే ఇందుకు అనుమతి లేదంటూ పోలీసులు 30 యాక్ట్ అమలు పరి చారని, అయితే ఇరువర్గాలను నిర్బంధంలో ఉంచాల్సిం ది పోయి తెదేపా వారినే నిర్బ ంధించి ఎమ్మెల్యే మరియు ఆయన అనుచరులను స్వేచ్ఛగా వదిలి వేయడం ఎంతవరకు సమంజస మన్నారు. పుట్టపర్తిలోని తాము ఉంటున్న తెదేపా కార్యాలయం వద్ద నుండే ర్యాలీగా ఈలలు, కేకలు వేసుకుంటూ, సైరన్ ఉపయోగించుకొని సవాళ్ళు విసు రు తూ వెళ్ళడంతో కార్యకర్తల మనోభా వాలు దెబ్బతిన్నాయన్నారు. ఈ నేపథ్యంలోనే పోలీసులు తనను నిర్బ ంధించిన కార్యకర్తల్లో మనోధైర్యం నిం పేందుకే తాను కార్యాల యం మేడపై నుండి దూకి కేవలం నాలుగైదు మం దితో సత్యమ్మ దేవస్థానం చేరుకన్నానని, అక్కడ ఎమ్మెల్యే వాహనాలను అడ్డుగా పెట్టడంతో తాను కూడా వాహనంపైకి ఎక్కి చర్చకు సిద్ధంగా ఉన్న ట్లు ఆహ్వానించడం జరిగిందన్నారు. ఇందులో ఏమి తప్పుందో తెలియ దని, వారు పిలిచినట్లుగానే తాను కూడా వచ్చానని, ఇంతలో వైకాపా కార్య కర్తలు ఒక్కసారిగా రాళ్ళు, కట్టెలు, టెంకాయలు, ఇతర వస్తువులతో దాడి చేయడం, తన వాహనం ధ్వంసం చేయడం జరిగిందన్నారు. కావున ఈ ఘటన మొ త్తానికి వైసిపినే నూటికి నూరుశాతం బాధ్యత వహించాలన్నారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న 10 సంవత్సరాలలో శాతిభద్రతలకు ఎక్కడా భంగం వాట ిళ్ళకుండా కాడుతూ వచ్చామన్నారు. త్వరలోనే తెలుగుదేశం పార్టీ అధికా రంలోకి వస్తుందని, యాపత్ సాయి భక్తులకు, పుట్టపర్తి ప్రజానికానికి హామీ ఇస్తున్నానని, పుట్టపర్తిని యోజకవర్గ ప్రజల కష్టాల్లో, నష్టాల్లో భాగం పంచు కుంటానని, వారి కోసం తుది శ్వాస వరకు అండగా నిలబడతానన్నారు. పుట్టపర్తిని తన సొంత ఇంటిలా కాపాడుకుంటానని, పుట్టపర్తికి పూర్వ వైభ వం తీసుకువచ్చేందుకు కృషి చేస్తానన్నారు. భవిష్యత్తులో ఇటువంటి సంఘ టనలు పునరా వృతం కాకుండా గట్టి చర్యలు తీసుకుంటామని ప్రకటించారు.

అన్నివర్గాల సంక్షేమమే లక్ష్యం పేదల పక్షాన వైఎస్ఆర్‌సిపి సర్కార్

పథకాలను అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే పద్మావతి

బుక్కరాయసముద్రం ఏప్రిల్ 2 ప్రభాతవార్త

పేదల పక్షాన పోరాటంచేస్తూ అన్ని సామాజిక వర్గాల అభివృద్ధి లక్ష్యంగా సంక్షేమ ఫలాలను అందిస్తున్న వైఎస్ఆర్‌సి పి ప్రభుత్వాన్ని ఆదరించాలని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి అన్నారు.ఆదివారం బుక్కరాయ సముద్రం పంచాయితీ పరిదిలోని అనంతసాగర్‌కా లని,విజయనగర్‌కాలనిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు.కాలనిల్లో గడప గడపకు వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల పై ఆరాతీ శారు. ఈ సందర్భంగ వారు మాట్లడుతు కులమతాలకు అతీతంగా ప్రతి మహిళనోట జగన్ననే సిఎంగా ఉం డాలని కోరుకుంటున్నారు.ఈ కార్యక్రమంలో వారితోపాటు మండల ఇన్‌చార్జి ఆలూరి రమణరెడ్డి, ఎంపిపి సునీత,జడ్పిటీసీ నీలం భాస్కర్, సర్పంచు పార్వతి,వైస్ సర్పంచు వరలక్ష్మి,ఎంపిడిఓ తేజోత్స్న, జెసిఎస్ కన్వీనర్ బయ రెడ్డి,కన్వీనర్ నరేష్,వైస్ ఎంపిపి2 లక్ష్మినారాయణ,సూర్యనారాయణ,ఎంపిటిసి వెంకటలక్ష్మి, వైసిపి నాయకులు శేషానందరెడ్డి,రాజారెడ్డి,వైసిపి నాయకులు కార్యకర్తలు తదితిరకులు పాల్గొన్నారు.

టిడిపి యువనేత నారా లోకేష్ యువగళం పాదయాత్ర వివరాలు

- ఇప్పటి వరకు నడిచిన దూరం 745.8 కి.మీ.- ఈ రోజు నడిచిన దూరం 13.7 కి.మీ. - 59వ రోజు (3-4-2023) యువగళం పాదయాత్ర వివరాలు - ధర్మవరం అసెంబ్లీ నియోజకవర్గంలో..

అనంతపురం, ఏప్రిల్ 2 ప్రభాతవార్త బ్యూరో

టిడిపి యువనేత నారా లోకేష్ యువగళం పాదయాత్ర మొదలు పెట్టి ఇప్పటికీ 59 రోజులు పూర్తి చేసుకుంది. దాదాపు 745.8 కిలోమీటర్లు పూర్తి చేసుకోగా ఆదివారం 13.7 కిలోమీటర్లు పాదయాత్ర నడిచారు. ధర్మవరం నియోజకవర్గంలో సోమవారం ఉదయం 8 గంటలకు ముస్టూరు క్యాంపు సైట్ నుంచి పాదయాత్ర ప్రారంభం అవుతుంది. 8:30 ముస్టూరులో రైతు ప్రతినిధులతో సమావేశం, 8:55 సంజీవపురంలో సాఫ్ట్ వేర్‌ఉద్యోగులతో భేటి, 9:50 యర్రయ్యపల్లి క్రాస్ వద్ద స్థానికులతో మాటామంతి, 12:20 మన్నిల క్రాస్ వద్ద రాప్తాడు నియోజకవర్గంలోకి ప్రవేశం, 2:20కృష్ణంరెడ్డిపల్లి వద్ద భోజన విరామం, సాయంత్రం 3:20 గంటలకు కృష్ణంరెడ్డిపల్లి నుంచి సాయంత్రం కొనసాగింపు, 3:50 కృష్ణంరెడ్డిపల్లిలో స్థానికులతో మాటా మంతి, 4:40 ఇటుకలపల్లిలో స్థానికులతో మాటామంతి, 5:15 ఎస్‌కె.యూనివర్సిటీ వద్ద విద్యార్థులతో భేటి, 5:55 రాప్తాడు పంచాయితీ పనగల్ రోడ్డు సమీపాన విడిది కేంద్రంలో బస ఉన్నట్లు తెలియజేశారు.

మహిళలను లక్షాధికారులను చేయడమే జగన్ ప్రభుత్వ లక్ష్యం..!

(మొదటి పేజీ తరువాయి) సాయం అందిస్తున్నారన్నారు. కేవలం 3,4 ఎమ్మెల్సీ స్థానాల్లో గెలువడంతోనే టీడీపీ అధికారంలోకి వస్తున్నట్లు పగటి కలలు కంటోందని ఎద్దేవా చేశారు. మరోవైపు చంద్రబాబుతో సహా దత్తపుత్రు డు పవన్‌కళ్యాణ్, ఇతర పక్షాలు జగన్ వెంటనే దిగిపోవాలని అంటుండటం హాస్యాస్పదంగా ఉందన్నారు. ప్రజలకు మంచి చేస్తుంటే జీర్ణించుకోలేక తా ము శాశ్వతంగా అధికారానికి దూరంకాక తప్పదని గ్రహించి కుట్రలు చేస్తు న్నారన్నారు.

ప్రజల్లో విద్వేషాలు రెచ్చగోడుతున్న లోకేష్ పాదయాత్ర:

టీడీపీ నేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర ప్రజల్లో విద్వే షాలను రెచ్చగొడుతోందని మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి మండిపడ్డారు. లోకేష్ ప్రజలకు ఏమి చేస్తా రో చెప్పలేక వైసీపీ ఎమ్మెల్యే లపై అసత్య ప్రచారాలు, ఆ రోపణలు చేస్తూ రాష్ట్రంలో శా ంతి భద్రతలకు విఘాతం కలి గించేలా వ్యవహరిస్తున్నా రని వాపోయారు. ఎన్ని యా త్ర లు చేసినా టీడీపీ అధి కారం లోకి రావడం పగటి కలేనని లోకేష్ గుర్తుంచుకోవాలని సూచించారు.

వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహిస్తున్న దృశ్యం

నా ప్రాణం ఉన్నంత వరకు రాప్తాడు నియోజకవర్గ ప్రజల కోసం పని చేస్తా..!

గజమాలతో ఎమ్మెల్యేను సత్కరిస్తున్న దృశ్యం

(మొదటి పేజీ తరువాయి)